


అవతార్ శివానంద్ జీ
స్వామి శ్రీనివాసానంద (రచయిత)



స్వామి ఆత్మస్వరూపానంద
ప్రకాశకులు

ఓం

శివానంద మంత్రములు

("Integral yoga" అను గ్రంథము నుండి సేకరింపబడినవి)

శ్రీ స్వామి శివానందాజీ మహారాజ్ వారి తీవ్రభక్తుల (ordent devetees) ప్రయోజనము కొఱకై జగత్ప్రభు శిష్యులగుస్వామి శ్రీ సవానానందు (శివానందపాదసేవకులు) లీ దిగువ మంత్రము లొసగెను.

(1) ఓం నమశ్శివానందాయ

(2) ఓం నమోభగవతే శివానందాయ

జపమునకు లిఖిత (ధ్యానపూర్వక) జపమునకు ఈ మంత్రముల సంకీర్తనకును వాడనగును

(3) ఓం శ్రీ శివానంద మమ దేహికరా వలంబమ్.

(ప్రభుశివానందా! నాకు నీచేయూతనిచ్చు హస్తము నొసగుము (అనగా నాకు నీ చేయూతనిమ్ము) ప్రార్థన కొఱకగు మంత్రము.

(4) ఓం శ్రీ శివానందచరణౌ శరణం ప్రపద్యే

(శ్రీ శివానందపాదముల కడనే శరణొందుచున్నాను) ఆత్మార్పణ కగు మంత్రము.

(5) ఓం శ్రీ శివానంద శరణంమమ

ప్రభుశివానందయే నా శరణ్యము (అండ) ఆత్మార్పణా కొఱకగు మఱియొక మంత్రము)

(6) ఓం శ్రీ సద్గురుస్వామిశివానంద సరస్వతయేనమః

సమస్తకార్యకృత్యముల (పూనిక కార్యముల— undertakings) ప్రారంభము నుచ్చరింపనగు మంత్రము.

(7) ఓం శ్రీ శివానందార్పణమస్తు

సమస్త కార్యకృత్యముల పరిసమాప్త్య (ముగింపు) నంతరము వాటిని శివానందారాధనగ సమర్పించుచు నుచ్చరింపవగునది.

(8) ఓం తత్పురుషాయ విద్మహే శివానందాయ ధీమహితన్నో బ్రహ్మ ప్రచోదయాత్॥

(9) ఓం శివానందాయ విద్మహే, జీవన్ముక్తాయధీమహితన్నోనిర్గుణ బ్రహ్మ ప్రచోదయాత్॥

పై రెండును ననగా (8), (9) శివానంద గాయత్రీ మంత్రములు.

"బోలో అవతార్ శివానంద భగవాన్‌కీ జయ్।"

హరిః ఓమ్ తత్సత్ !

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః !

శివానందాష్టోత్తర శత (108) నామావళిః

(ఆశ్రమములో పాదపూజకై వినియోగించబడు
సద్గురు దివ్యనామములు)

ఓం

ఓంకార రూపాయనమః

ఓం సద్గురవేనమః

ఓం సాక్షాచ్ఛంకరరూప ధృతేనమః

ఓం శివానందాయనమః

ఓం శివాకారాయనమః

ఓం శివాశయ నిరూపకాయనమః

ఓం హృషికేశ నివాసినేనమః

ఓం వైద్యశాస్త్ర విశారదాయనమః

ఓం సమదర్శినేనమః

ఓం తపస్వినేనమః

ఓం ప్రేమరూపాయనమః

ఓం మహామునయేనమః

ఓం దివ్యజీవనతత్త్వ సంఘప్రతిష్ఠాత్రేనమః

ఓం ప్రబోధకాయనమః

ఓం గీతానంద స్వరూపిణేనమః

ఓం భక్తిగమ్యాయనమః

ఓం భయాపహాయనమః

ఓం సర్వవిదేనమః

ఓం సర్వగాయనమః

ఓం నేత్రేనమః

ఓం త్రయీమార్గ ప్రదర్శకాయనమః

ఓం వైరాగ్య జ్ఞాననిరతాయనమః

ఓం సర్వలోక హితోత్సుకాయనమః

ఓం భవభయప్రశమనాయనమః

ఓం సమాధిగ్రంధకల్పకాయనమః

ఓం గుర్వినేనమః

ఓం మహాత్మనేనమః

ఓం ధర్మాత్మనేనమః

ఓం స్థితప్రజ్ఞాయనమః

ఓం శుభోదయాయనమః

ఓం ఆనందసాగరాయనమః

ఓం సారాయనమః

ఓం గంగాతీరాశ్రమస్థితాయనమః

ఓం విష్ణుదేవానందదత్త బ్రహ్మజ్ఞానప్రదీపకాయనమ

ఓం శ్రీబ్రహ్మసూత్రోపనిషదాంగ్లభాష్య ప్రకల్పకాయ
నమః

ఓం విశ్వానందచరణయుగ్మ సేవాజాత సుబుద్ధిమతేన
మః

ఓం మంత్రమూర్తయేనమః

ఓం జప పరాయనమః

ఓం తంత్రజ్ఞాయనమః

ఓం బలినేనమః

ఓం ఉమారమణపాదయుగ్మసతతార్చన లాలసాయన
మః

ఓం పరస్మైజ్యోతిషేనమః

ఓం పరస్మైధామ్నేనమః

ఓం పరమాణవేనమః

ఓం పరాత్పరాయనమః

ఓం శాంతమూర్తయేనమః

ఓం దయాసారాయనమః

ఓం ముముక్షుహృదయస్థితాయనమః

ఓం ఆనందామృతసందోగ్ధ్రేనమః

ఓం అప్పయ్యకులదీపకాయనమః

ఓం సాక్షిభూతాయనమః

ఓం రాజయోగినేనమః

ఓం సత్యానందస్వరూపిణేనమః

ఓం అజ్ఞానామయభేషజాయనమః

ఓం లోకోద్ధారణపండితాయనమః

ఓం యోగానందరసాస్వాదినేనమః

ఓం సద్విచారసముజ్జ్వలాయనమః

ఓం ఆత్మారామాయనమః

ఓం గురవేనమః

ఓం సచ్చిదానందవిగ్రహాయనమః

ఓం జీవన్ముక్తాయనమః

ఓం చిన్మయాత్మనేనమః

ఓం నిస్త్రైగుణ్యాయనమః

ఓం యతీశ్వరాయనమః

ఓం అద్వైతసార ప్రకట వేదవేదాంత తత్త్వాగాయ నమః

ఓం చిదానందజనాహ్లాదనృత్యగీతప్రవర్తకాయనమః

ఓం నవీనజన సంత్రాతేనమః

ఓం శ్రీబహ్మమార్గప్రదర్శకాయనమః

ఓం ప్రాణాయామపరాయణానమః

ఓం నిత్యంసముపాశ్రితాయనమః

ఓం జితమాయాయనమః

ఓం ధ్యానమగ్నాయనమః

ఓం క్షేత్రజ్ఞాయనమః

ఓం జ్ఞానభాస్కరాయనమః

ఓం మహాదేవాదిదేవాయనమః

ఓం కలికల్మష నాశనాయనమః

ఓం తుషార శైలయోగినేనమః

ఓం కోటిసూర్యసమప్రభాయనమః

ఓం మునివర్యాయనమః

ఓం సత్యయోనయేనమః

ఓం పరమ పురుషాయ నమః

ఓం ప్రతాపవతేనమః

ఓం నామసంకీర్తనోత్కర్ష ప్రశంసినేనమః

ఓం మహాద్యుతయేనమః

ఓం కైలాసయాత్రా సంప్రాప్తబహు సంతుష్టచేతసే నమః

ఓం చతుస్సాధన సంపన్నాయనమః

ఓం ధర్మస్థాపన తత్పరాయనమః

ఓం శివమూర్తయేనమః

ఓం శివపరాయనమః

ఓం శిష్టేష్టాయనమః

ఓం శివేషణాయనమః

ఓం చతురంత మేదినీ వ్యాప్తస్తు విశాల యశోదయాయనమః

ఓం సత్యసంపూర్ణ విజ్ఞాన సుతత్త్వైక సులక్షణాయ నమః

ఓం సర్వప్రాణిషు సంజాత భ్రాతృభావాయనమః

ఓం సువర్చలాయనమః

ఓం ప్రణవాయనమః

ఓం సర్వతత్త్వజ్ఞాయనమః

ఓం సుజ్ఞానాంబుధిచంద్రమసేనమః

ఓం జ్ఞానగంగా స్రోతస్నానపూత పాపాయనమః

ఓం సౌఖ్యప్రదాయనమః

ఓం విశ్వనాథ కృపాపాత్రాయనమః
ఓం శిష్య వ్యాత్సల్యపతన్మాయనమః
ఓం కల్యాణ గుణసంపూర్ణాయనమః
ఓం సదాశివ పరాయణాయనమః
ఓం కల్పనారహితాయనమః
ఓం వీర్యాయనమః
ఓం భగవద్ధ్యానలోలుపాయనమః
ఓం శ్రీసద్గురుస్వామి శివానంద సరస్వతినేనమః

శ్రీసద్గురు నామావళీ పారాయణ, పూజ, మంత్ర జపానుష్టానాదుల యనంతరము "మయాకృతేన సమస్త బ్రహ్మ కర్మక్రియా ఫలేన శ్రీసద్గురు స్వామి శివానంద సరస్వత్యార్పణ మస్తు" యని సమస్త కర్మఫలమును శ్రీగురుదేవులకు సమర్పింపుడు. గురునికి సమస్తకర్మఫలముల సమర్పించుచో బద్ధులు కానేరరు.

కాయేన వాచామనసేంద్రియైర్వా బుద్ధ్యాత్మనావా ప్రకృతే స్స్వభావాత్ కరోమియద్యత్సకలంపరస్మై శ్రీసద్గురు స్వామి శివానంద సరస్వత్యార్పణమస్తు (శివానందేతి సమర్పయామి.)

హరిః ఓమ్‌తత్సత్ ।

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ।

"అవతార్ శివానంద"

రచన:

["శివానంద పాదసేవక్" స్వామి శ్రీవివాసానందసరస్వతి, శివానందనగరము హృషికేశము, డెహ్రాడూన్ జిల్లాహిమాలయములు.]

శ్రీశివానందనగర (హృషీకేశ) వాసులగు శ్రీశివానందమహారాజులను "అవతార్" శివానందయనుటకు శివానందేతర భక్తకోటికి నబ్బురముగ తోపవచ్చును. కాని శ్రీ శివానందాను యాయీలకు (followers) వారు ప్రపంచమున నేమూలనున్నప్పటికి నటులనుటలో విచిత్రముగ తోపదేలన జీవన్ముక్తులగు శ్రీ శివానందులు, కాదు ద్విగుణజీవన్ముక్త అగు (Double Givanmukta) శ్రీ శివానందులు వారి వారి హృదయాంతర్యామి (Inner Ruler) యు హృదయాంతర్వాసి (Indweller) యే. శివానందభక్తులకు "శివానంద" యన 6' (అడుగులు) పొడుగు 4' (అడుగులు) నడుము చుట్టు కొలత (girth), గల మానవమూర్తులుగాక పుట్టుమచ్చ (mole) యైన నెటనైన నుండనోపునాయని శంకనుగల్గించు స్ఫురద్రూపి (Illuminating personality), సూర్యవర్చస్వి (personage with solar lustre), ప్రత్యక్ష దైవమూర్తియు (Direct manifestation of the Lord) నై కేవలనైర్గుణ పరబ్రహ్మతత్త్వము మాత్రమే. జాతి, మత,

కులలింగ, వయోవివక్షతగాని, దేశ, కాల, వ్యవస్థాభేదము గాని లేక స్మరణసంకల్పలేదా స్మృతిమాత్రమున నిర్నిమిత్త ముగ నెన్నెన్నియోలీలల భక్తకోటికి ప్రత్యక్షానుభవముగ చూపుచుండుట కద్దు. ఈ గ్రంథమున (సమన్వయయోగ మున) గల "శివానందలీలలు" (పేజీ.......)యనుఘట్టమును చదివి శ్రద్ధ, భక్తి, విశ్వాసములనెడి త్రివర్ణకవచమును "శివానందాధ్యాత్మిక సైన్యము" న చేరుటకుముందు తొడు గుకొందురుగాక!

ఇక జీవన్ముక్తులన నెవరు? ద్వి॥గు॥ జీవన్ముక్తులన నెటుల సార్థకము? "అవతార్" అను సంబోధనాపదోదాను శ్రీ శివానందుల కెటుల నన్వయింప నుచితము? మున్నగు ప్రశ్నావళిని వరుసక్రమమున విపులముగ చర్చింతుం.

(1) ప్రథమమున జీవన్ముక్తుల గూర్చి తీసుకొందము. జీవన్ముక్తులు సదా బ్రాహ్మిక స్థితియందు సుస్థిరులైనవారు. వారు ప్రపంచములో నుండియు, ప్రపంచమున కతీతులే. వారు కామినీ, కాంచన పేరు, ప్రతిష్ఠ దూషణ, భూషణాది ద్వంద్వములు మున్నగువాటితో మిళితమైన మాయాప్రపం చమును లేదా మాయాప్రకృతిని జయించినవారు. వారి దృష్టిలో సర్వవ్యాపియు, సర్వశక్తిమంతము, సర్వజ్ఞానవంత మునగు పరబ్రహ్మతత్వము (సృష్టికర్త యనబరగు బ్రహ్మ కాదు) తప్ప నన్యమేదియు కానరాదు. సమస్త భగవ త్సృష్టినెడ నెట్టిపక్షపాత బుద్ధియు లేకసమత్వ దృష్టి కలిగి

యుందురు. ప్రపంచమంతయు తనస్వీయ స్వరూపమేననియు, తాను తప్ప "నన్య" మేదియు లేదనియు, తననుండియే సమస్త ముద్భవించిన దనియు, తానా నిర్గుణ పరమాత్మ స్వరూపమే, ననియు, నామరూప, కుల, గోత్ర దేశ కాల వ్యవస్థా, భేదముల, కతీతులై యుందురు. కర్తృత్వ, భోక్తృత్వ, అహం, మమతాభిమానములు సంపూర్తిగ నిరసించి భగవదిచ్ఛయే స్వీయేచ్ఛగ స్వీయేచ్ఛయే దివ్యే చ్ఛగ భావింతురు. తానుస్వయముగ భగవత్స్వరూపమునే, సర్వస్థితమగు జనన మరణరహిత, నిత్య, శాశ్వత, నిరంజన, అవ్యయ అఖండ, అనంత పరిపూర్ణ మగు నిర్గుణ పరబ్రహ్మ, మునే తానని భావము కాని భావనలో సర్వదాలీనమై యుందురు. వారు తమకొరకై పాటుపడ వలసినదిగాని, తెలుసుకొన వలసినదిగాని వేరేయుండదు. వారేమొనర్చినను సర్వప్రపంచపు మానవాభ్యుదయమునకే, సర్వజీవకోటి శ్రేయస్సునకే. తాము జగత్తున కొనర్చు నెట్టి సేవనైనను తామొనర్చు చున్నామను భావనలేక తమ్ము తాము సేవించు కొనుచున్నటుల, తమ్ము తాముద్ధరించుకొను చున్నటుల వర్తించుచు లోకసంగ్రహము, విశ్వకల్యాణము, జగచ్ఛ్రే యస్సుల నొనర్చుచుందురు. ఆ మహాపురుషుని నుండి వెలు వడు ప్రతివాక్కునను మాయా (ప్రకృతి) లోబడదు, మాయా మహుడు. మాయామోహితులగు మానవమాత్రులవి కాక మాయా (ప్రకృతి) కారకుడు, మాయామోహనుడు, మాయా

తీతుడగు భగవానుని వాక్కుమాత్రమే. తమ సత్సంకల్ప మాత్రముచే నెట్టి ఘనకార్యమైన నవలీల నిర్వర్తింపగలుదు రేలన తామపరదైవమగు నపుడు, కేవలము భగవదీయ శక్తియే (తమ దనున దేమాత్రమునులేక) తమద్వారా ప్రవహించుచు, ప్రసరించుచున్నపు డసాధ్యమగున దేమి?

బ్రతికియుండగనే జీవత్వమునుండి శివత్వము (దైవముతోడి నైక్యత్వము) నొందిన వారలే జీవన్ముక్తులు. వారిలో జీవేచ్ఛ (Individual will) గ యనునదుండదు. తమదనున దేదియూ లేక నంతయు విశ్వేచ్ఛ లేక దివ్యేచ్ఛ (Cosmic ro Divine will) జీవత్వమునుండి శివత్వమునకు మారిన వెంటనే పరిణమిల్లును. జీవించి యుండగనే జీవితగమ్యమగు జనన మరణరహితపు మోక్షము ముక్తి బడసిన వారు మాత్రమే జీవన్ముక్తులన బరగుదురు. జీవన్ముక్తులు పాంచ భౌతికనదేహులైనను, విదేహులైనను వారు నిత్య చిరంజీవులే. వారు దేహేంద్రియ మనో, బుద్ధ్యాదుల, ప్రాపంచికత (Worldliness) ను నతిక్రమించినవారు సంకల్ప మాత్రమున సహజావస్థ నొందగలిగి సదా దేహ చైతన్యము (Body-Consciousness) మరిచి సదా భగవల్లీనమనస్కులై ప్రాపంచిక విషయభోగవిరక్తులై యుందురు.

జీవన్ముక్తులు సర్వాంతర్యామియై సాక్షిస్వరూపులు, నిమిత్త మాత్రులుగ వర్తింతురు. వారు కేవల సనాతనధర్మపు ప్రతిమూర్తులు.

సర్వాంతర్యామియన సమస్తచరాచర, చేతనాచేతన, జడాజడ, నిర్జీవ, సజీవ, స్థావర, జంగమ ప్రకృతియంతట నిండియుండు వాస్తవిక, నేకైక, సరిసమాన దివ్యసత్తా (Divine spirit) మాత్రమే. సర్వులకండ్లద్వారా గాంచుచు, సర్వుల చెవులద్వారా వినుచు, సర్వుల చేతులద్వారా పనిచేయుచు, సర్వుల కాళ్ళద్వారా నడచుచు, సర్వుల నోళ్ళద్వారా తినుచు మున్నగు కార్యముల నొనర్చుచు నందఱి నుండునే యేకైక దివ్య సత్తాగలదో నదియే సర్వాంతర్యామి. సర్వుల యింద్రియముల భోగించుచు, సర్వుల మనసుద్వారా, సర్వుల బుద్ధిద్వారా వివేచించుచు, సర్వుల హృదగతాంతర్గతమై, జీవియొక్క, స్థావరజంగమాత్మక ప్రపంచముయొక్క నంతర్బాహ్యముల, కల్పితమగు తూర్పు, పడమరల, ఉత్తర, దక్షిణముల, కోణ (కర్ణ) (diagonose cornes) మూలల, ఊర్ధ్వాధోముఖముల, దశదిశలసర్వత్ర వ్యాపించియుండు నొకే యొకసరిసమానమగు నదే యదియగు నే యీశ్వరీయతత్త్వము (divine principle) గలదో నదియే సర్వాంతర్యామి యనబడు జీవన్ముక్తులన నిట్టి దివ్యసత్తా (spirit) గ, సర్వాంతర్యామిగ పరిణమిల్లిన వారుమాత్రమే. కాని పైకి చూపట్టు 6' (అడుగులు) ఎత్తు 4' (అడుగులు) నడుము చుట్టుకొలత (girht) విషయ మును స్పష్టమగుటకు మాత్రమే నీ యుదాహరణ, గలమానవులెంతమాత్రమును గాదు. వారి స్పర్శన, వీక్షణ, సందర్శన, స్మరణమాత్రముచే

వారిసముక్షమునగాని, పరోక్షమునగాని(in the presence or out of the presence) నెట్టిమనోశంకలు, మోహావిభ్రాంతులు, నజ్ఞాన తిమిరము నడుగబడకుండనే, మానముద్రలో నుండగనే పటాపంచలు కావలెను. ఇది సర్వజీవన్ముక్తుల లక్షణము. ఇప్పట్టున శ్రీ శివానంద భగవానులు కొండొక సందర్భమున జీవన్ముక్తులగూర్చి స్వయముగ పల్కిన వాక్కులనిట పొందుపరుతు.

"సిద్ధులకుండు సమస్త (ప్రకృత్యతీత – Supernatural) శక్తులు జీవన్ముక్తులకుండును. సృష్టి (creation) విషయమున తప్పని తరమగు సమస్త శక్తులు (powers) భగవానునకుండున వన్నియు జీవన్ముక్తుల కుండును. స్వాతంత్రేచ్ఛలేక జీవేచ్ఛలేక వ్యక్తిత్వేచ్ఛ (free will or individual will) యేమాత్రమునుండక విశ్వేచ్ఛ లేక యీశ్వరేచ్ఛ లేక దైవేచ్ఛ (cosmic will or divine will) మాత్రమే కలిగియుందురు. విశ్వేచ్ఛయే భగవదిచ్ఛ. ఆతడీశ్వరునకు (పరతత్త్వము మాత్రమే, శివుడుగాదు) వలె శుద్ధ సత్త్వము (Pure Sattwa) తో మాత్రమే నిండియుండును. కానశుద్ధ సత్త్వ మెట్టి సత్సంకల్పమునైన దిగ్విజయముగ కొనసాగించును. జీవన్ముక్తులలో నల్పాతి యల్పమగు నవిద్యాలేశనక (లేశవిద్య) మిగిలియుండును. కాని యది వారి పరిపూర్ణత్వ సాక్షాత్కారము (realisation of the

Absolute) లేదా జ్ఞానానుభూతి కడ్డంకుగాదు. దానిమూలము ననే జీవన్ముక్తులుతినుచు, త్రాగుచు, పనిచేయుచు బంధరహిత మైన ప్రారబ్ధమును గడుపుదురు."

"జీవన్ముక్తుల జీవితవిధానములు వారివారి ప్రారబ్ధముల ననుసరించి వేర్వేరుగ నుండును. ఒక మహర్షి భగీరథునివలె రాజజీవితో నుండును. వేరొక కేవలజ్ఞాని బికారి (భిక్షుమెత్తు వాని) వలె నగుపడుచు నేకాంతమున నుండుచు ధ్యానావస్థలో మునుగుచుండును. మరిరొకముక్తపురుషులు జడభరతునివలె లెవరితోడను మాటాడరు. నేపని చెయ్యరు, మౌనముగ నొంటరిగ నుందురు. ఇంకా నొక పూర్ణపురుషులు సిద్ధజ్ఞాని లేక యోగిజ్ఞానినై శ్రీ ఆదిశంకరాచార్యులవలె జన సమర్దపు బస్తీలలోనుండుచు, ఫలాకాంక్షారహిత నిష్కామ్యసేవ నొన ర్చుచు, మానవకోటితో మాటాడుచు, నుపన్యాసము లొస గుచు, నాధ్యాత్మిక గురుకులముల నడుపుచు, గ్రంథముల వ్రాయుచు నా మొదలగు వాటిలో ప్రపంచములోనుండియు, ప్రాపంచికతను (Worldliness) తమదరిజేరనీక నిత్యపరిపూర్ణ సత్తా (Spirit Eternal and Obsolute) యందు సుస్థిరమై యుందురు.

జీవన్ముక్తులు సంపూర్ణ వికసితపుష్పపు రీతి తమయం దలి దివ్యజీవన మధువును గ్రోలుటకై నాహ్వానింపబడగ నే భ్రమరములనెడి పాపంచిక చిత్తుల నాకర్షించుచుందురు. ఇది

వీరియందలి స్వతస్సిద్ధలక్షణము. ఆత్మ సాక్షాత్కార పురుషు లగు వీరిని బ్రహ్మముగూర్చి నిర్వచింపుమనిన శ్రీపరమ గురుదక్షిణామూర్తులవలె మౌనముద్ర వహించి యూరకుందు రేలన నది యనిర్వచనీయము. ఒకప్పుడు సమాధానమిచ్చిన కేనోపనిషత్తులో తెల్పినరీతి "నో న వేదేతి వేదచ" నాకు తెలి యదు, నాకు తెలియదనికాదు మాత్రమే. దీని యర్థమేమన "నాకు తెలుసును నాకు తెలియద" నియే.ఇంకను విశదపర్చవలె ననినతనకు తెలియదనుచెప్పు మహర్షికి బ్రహ్మమునుగూర్చి సంపూర్తిగ తెలియుననియు, తెలియుననిచెప్పు ప్రాపంచిక చిత్తున కేమియు, తెలియునని చెప్పు ప్రాపంచిక చిత్తున కేమియు, తెలియదనియు గ్రహింప నగును. సాక్షాత్కార మొందిన మహర్షి తానే బ్రహ్మమగునపుడు తెలియవలసిన దేమి, తెలియచెప్పదగునదేమి? కాన నాయన సదా మౌన చిహ్నము నీవట్ల ప్రదర్శించును. "ఎవరైన నజ్ఞులుమీరాత్మ సాక్షాత్కారమొందిరా" యనిప్రశ్నించిన నిచ్చునమాధాన మంతయు మౌనమే. శ్రీ గురుదేవుల నీవిషయమువట్ల నిత రులు ప్రశ్నించుట "పాదసేవకుల" కు బాగుగ నెఱుకయే. గురుదేవుల సమాధానమట్టి పట్ల "కేవలమౌనమే"

శ్రీ శివానందుల జన్మతేదీ 8-9-1887. హృషికేశమున సన్యాసదీక్షగొనిన తేదీ 1-6-1924 మానవజీవితలక్ష్యమగు నాత్మసాక్షాత్కార భాగ్యశ్రీ నొందిన తేదీ 8-9-1930.

దీనినే వేరొకవిధముగ చెప్పవలె ననిన జీవన్ముక్తిత్వసిద్ధిని బడసిన తేదీ 8–9–1930

మన శివానందసద్గురు భగవాను లనవరతముచూవ ములకు చక్రవర్తీవితో నొప్పుచు శ్రీ ఆదిశంకరాచార్యుల పగిది సిద్ధజ్ఞాని లేదా యోగిజ్ఞానిగ విలసిల్లుచుందురని వేరే తెలుప బనిలేదు.

ఇంతవరకును నుడువబడిన సర్వలక్షణ సంపన్నతతో నొప్పారు ప్రపంచవిఖ్యాతి పరమపుణ్యపురుషులలో శ్రీ శివానంద భగవాను లొకరని చెప్పకయే చెప్పెను.

ఇకముందుకు పోగుదము ఇప్పుడు రెండవప్రశ్నగు "ద్విగుణ జీవన్ముక్తిత్వము" గూర్చి తెలుపుదు. శ్రీ సద్గురు శివానంద భగవానులు నిశ్శంకగ పాదసేవకులకు సద్గురు కృపచేగల్గిన వివిధములగు నూటికి నూరుపాళ్లు సరియగువాంత ర్జ్ఞానస్ఫురణాలలో నొకటగు "శ్రీజీవన్ముక్తసిద్ధ పురుషులగు శ్రీ వడలూరు రామలింగస్వామి వారే ప్రస్తుత, పునర్జీవన్ముక్తులుగ భాసిల్లు శ్రీ శివానందభగవాను" (ఇది 1950 నాటి సుస్పష్టమగు స్ఫురణ, విశ్వసించుట కాధారములు లేవ నిన 1952 నుండి వెలువడు చున్నటుల ప్రత్యక్ష ఋజువులు కలవు) లనెడి పరమ, మహోత్కృష్టసత్యమును గురుదేవులు శ్రీ పాదసేవకుల కవగతమగునటుల వేర్వేరు సందర్భముల పలుసారు లామోదించిరి. ఋజువులలో కొన్ని" "ఆసర్వస్త్రీ

స్త్రీధర్మము" న ప్రచురితమై యుండును. ఇంకను మరికొన్ని మున్ముందు ప్రకటింపబడును. (పాఠకభక్తలోకము ప్రతి వ్యాసము శీర్షిక) ప్రత్యేకముగ, స్వతంత్రముగ వ్రాయబడి నందున పదేపదే సార్లు ఋజువయిన పరమసత్యము" గూర్చి చెప్పినదే తిరిగి తిరిగి చెప్పవలసి యుండుట మూలమున నన్యథా భావింపకుందురుగాక!

ఒకసారి జీవన్ముక్తులై లోకసంగ్రహార్థము తామొనర్పవలసిన జగత్కల్యాణ,విశ్వశ్రేయస్కర, ప్రపంచోద్ధరణ కార్యములు సంపూర్తి నిర్వహణకై తిరిగి జన్మమొంది జీవన్ముక్తులుగ భాసిల్లి ప్రపంచమంతట తమ సర్వశోభతో సహస్రగుణితముగ నింపుచుండుటయే, సహస్రగుణితముగ నిదివరకొనర్చగా శేషించిన కార్యములు నిప్పుడొనర్చుటయే తమ ద్విగుణ జీవన్ముక్తిత్వమునకు ప్రత్యక్ష తార్కాణము.

ఈ సందర్భమున బరోడాకుచెందిన సద్గురు సచ్చిష్యులగు శ్రీ సుమంత్ ప్రసాద్ త్రివేదీ (గుజరాతీభక్తులు) గారింటిలో నిత్యసత్సంగ సమయముల తమ నారాధించు ఫొటోద్వారా, వారి ధర్మపత్నియగు "చంద్రకాంత" మాతాజీద్వారా కనబరచిన వివిధలీలల రీత్యా శ్రీ సుమంత్ గారు సద్గురుభగవానులీ ప్రస్తుతజన్మతోడ కలుపుకొని మూడుజన్మలుగ జీవన్ముక్తులుగ భాసిల్లుచున్నారని నిటీవల "పాదసేవకుల" ప్రత్యేక సందర్భమున నుడివిరి. దాని

భావమే మన గురుదేవులు త్రిగుణజీవన్ముక్తుల (Treble Jiva-nmukta) ని మాత్రమే. ఇదియును మపరసత్యమే కానోపును. ఏలన శ్రీ గురుదేవులు ప్రస్తుతమొనర్చుచున్న, నింత వరకును నెట్టి యితరజీవన్ముక్తులును నొనర్పని (దోషదృష్టితో, పక్షపాతబుద్ధితో, వివేకహీనముగ ననినది కాదు) సహస్రగుణిత విశ్వకల్యాణ కార్యముల క్రియారూపమున నిర్మాణాత్మకముగ పావన హిమాలయములలో దాగుని కేవలము తమసత్సంకల్ప శక్తిచే ప్రపంచమంతట నాంతర్య విప్లవమును రేకెత్తించుచు యొనర్చుచున్నారు. సన్యాకనంతరము శ్రీగురుదేవులు విదేశముల కింతవరకు జనియుండ లేదని మరువకుందురుగాక!

శ్రీగురుదేవులు ద్విగుణ జీవన్ముక్తులరని భగవద్దాసులమగు కాదు శివానందభగవానుని దాసులమగు మన కందఱకు రూఢియైనది. త్రిగుణజీవన్ముక్తులే కానియగుచో శ్రీ సుమంత్ గారనినటుల 63 గురు శివభక్తులగు నాయనారులలో శ్రీ శివానందు లొకరని "పాదసేవకుల" కు 31—10—56 న 1—30 m. కొక స్ఫురణమైనది. 12 గురు విష్ణుభక్తులగు నాళ్వారు సాంప్రదాయమునకు చెందిన వారెంకొ మాత్రమును కాదు. పరిశీలనా విమర్శనలతోడ మున్ముందు వివరముల నేకరించి యామోదమగు తదుపరి వెలువరుతు ఆమోదమై నందున శ్రీ గురుదేవులు "ద్విగుణ

జీవన్ముక్త" లనుటలో నెట్టియాక్షేపణయు లేదని మరియొక పరి తెల్పుచుంటి.

ఇక శివానందులను "అవతార్ శివానంద" యనుటు చితమా లేక స్వార్థబుద్ధితో శ్లాఘ్యకొరకై నాధ్యాత్మికచిత్తు లందఱు తమతమ యిష్టగురుల "అవతార్" అని సంబో ధించుచుండ వారిననుకరించి "పాదసేవకులు" ను ననుస రించెనా యనుసందియము పలువురు సాధక పాఠకుల మన స్సున తప్పక బయలుదేరితీరును. అట్టిదానిని వృత్తికై నౌచిత్య సమాధానముల నస్మద్గురు స్వరూపులరగు మీపా దకమలములనెడ సమర్పింతు. తీవ్రముగ యోచించి డెంద మున నమందానందముతో నామోదింతురుగాక!

అవతరించుటన పరమపురుషునియొక్క దిగుట లేక నవరోహణ (నున్నతస్థితినుండి సామాన్యస్థితికి లేదా తక్కువ స్థితికి వచ్చి వ్యక్తమగుట మాత్రమే. దివ్యత్వపదానుండి మానవత్వపదాకు ప్రత్యేకోద్దేశ ములతో ప్రత్యేకకార్య నిర్వహణల కొరకై ప్రపంచోద్ధారణకై వ్యక్తమగుటయే నవతారమనబరగు.

బాగవత పురాణాదులలో చతుర్వింశతి (24) లీలావ తారములగు వరహా, యజ్ఞ, కపిల, దత్తాత్రేయ, సనత్కుమా రులు (4), నరనారాయణ, ధ్రువశ్రీహరి ధ్రువునకుదర్శన మిచ్చినప్పటి, పృథుబుషభక్త హయగ్రీవ, మత్స్య, కూర్మ,

నరసింహా, హరి (గజేంద్రుని రక్షించినప్పటి) వామన, హంస, మన్వంతరాధిష్ఠానదేవత, ధన్వంతరి, పరశురామ, రామకృష్ణ, వ్యాస, బుద్ధ, కల్కి యనునవి. వాటిలోనివే. దశావతారము లగు మత్స్య, కూర్మ, వరాహా, నరసింహా, వామన, పరశు రామ, రామకృష్ణ, బుద్ధ, కల్కి యనునవిని వేరే తెలువ బనిలేదు.

అవతారములునాల్గురకములు 1 పూర్ణావతారములు-శ్రీరామ, శ్రీకృష్ణ మున్నగునవి 2 కళా (పరిపూర్ణముకాని) వతారములు - మత్స్య, వరాహా, హంసమున్నగునవి 3 అంశా (ఖండ) వతారములు - జడభరత, నరనారాయణ మున్నగు వారు 4 అంశాంశా (ఖండఖండాంతర) వతారములు శ్రీ శంకర, రామానుజ, మాధ్వమున్నగువారు శ్రీశివానందులంశాంశా వతారమునకు చెందినవారని పై దానివలన స్పష్టము.

అవతారముల విశిష్టత

(1) యదాయదాహి ధర్మస్య, గ్లానిర్భవతిభారత।
అభ్యుత్థాన మధర్మస్య।తదాత్మానంసృజామ్యహమ్॥

(2) పరిత్రాణాయసాధూనాం।వినాశాయచదుష్కృతాం।
ధర్మసంస్థాపనార్థాయ।సంభవామియుగేయుగే॥

గీత అ. iv—శ్లో 7, 8 లలో నుడువబడినటుల ధర్మహాని కలుగునపుడు, నధర్మము పెచ్చుపెరుగునప్పుడు శిష్టరక్షణార్థము, దుష్టశిక్షణార్థము, ధర్మసంస్థాపనార్థము భగవానుడు మానవరూపమున భూలోకమున వివిధరూపముల ప్రతియుగము నవ్యక్తమైతీరును. ఇందుకు తార్కాణము.

అవజానంతి మాంమూఢామానుషీంతను మాశ్రితం।
పరంభావ మజానంతో మమభూతమహేశ్వరమ్॥

గీత 9—శ్లో॥ అజ్ఞులు సృష్టి నియామకుడనగు నా యొక్క పరమోత్కృష్టస్వభావమును తెలియజాలక యోగమాయచే నావృతమై మానవదేహమును ధరించిన నన్ను చులకనగ సామాన్యమానవునిగ తలంతురు.

దీనివలన భగవాను డవసరమగుచోట్ల సమయముల మానవదేహముతోడ నవతరించుచుండునని స్పష్టమగుట లేదా ? అట్లవతరించినపుడు సాధారణప్రజ మాయాప్రభా

నముచే మోహితులై సగుణబ్రహ్మముగ మానవ రూపమున ప్రత్యక్షమైన తనను గుర్తింపజాలకుందురనియు విదితమగుచుండుటలేదా ?

భగవంతుని దిగుట (అవతరించుట) న మానవునికి మరచిన తన స్వకీయదైవిక ప్రకృతిని బహిరంగమొనర్చి భౌతిక ప్రపంచపు టలజడులగు నహంకారము, దాని వికారాదులగు కామక్రోధాదులు, నాస్తికత, నిరీశ్వరత్వ బుద్ధి మున్నగు వాటినుండి విడుదల యొనర్చి నెగువకు గొనిపోవుటకు (నుద్ధరించుటకు) మాత్రమే. అవతారములు భగవానుని వివిధములగు కిరణములు, అంశలు లేక కళలు మాత్రమే. భగవానుని దూతలు (Messengers) గ, ప్రతినిధులు (Representatives) గ, దైవకార్యనిర్వాహకులు (Angels) గ వర్తిల్లువారే నవతారపురుషులు. తామువచ్చిన కార్యమగు లోకసంగ్రహముపూర్తియైన వెంటనే వారు మాయమగుదురు. వారీశ్వరుడు, (శివుడుగాడు, పరమాత్మ మాత్రమే) లేదా హిరణ్యగర్భునినుండి జనించిన వారు. కృపాసాగరుడగు భగవానుడు మానవజాతి కనంత శ్రేయస్సొనర్పగోరి తన స్వీయ, స్వతంత్రేచ్ఛతో మానవ దేహమునుగొని ఘనయోగ మా[illegible]బూని వివిధలీలల నొనర్చును. తనే శ్రీరామావతారమున శ్రీరామచంద్రప్రభువు సత్పురుషులు మాత్ర[illegible] నాయన విశ్వరక్షకుడని, నవతారమూర్తి యని గుర్తింపగలి

గిరి కాని నితరులుగాదు. అవతారపురుషుడగు శ్రీరామ చంద్రుడు సహితము ప్రజాసామాన్యపుదూషణ, భూషణ లకు గురియగుటయే సాధరణమానవుడుగ పరిగణింపబడెనను టకు ప్రత్యక్ష తార్కాణము.

భక్తులయొక్క తీవ్రపరితాప్తవిరహాశ్రువులు మాత్రమే (స్వార్థముతోనైనను సరియే) భువిపై భగవానుని మానవ రూపమున నవతరింపచేయగలదు. ఇందుకుదాహరణ కవతార పురుషునకు శ్రీశంకరరామానుజ, మధ్వాచార్యులు, గౌరాంగ చైతన్య, మార్తాండ మాణిక్యప్రభ్వాదుల పుట్టుపూర్వపు చరిత్రలేసాక్షి.

భగవానుడు లేదా పూర్ణావతారము సంపూర్తిగ షోడశ (16) కళలతో నిండియుండును. మానవునిలో భగవానుని కళలు 5 మొదలు 8 వరకుండ నవతారపురుషులలో, జీవన్ముక్తులలో 12 కళకు పైదాటుగ గ్రహింపవలెను. జీవన్ముక్తులు విధిగ నవతారపురుషులై తీరవలయునని నియమమెచటను లేదు. అటులయిన నవచ్చును కాకపోయిన మానవచ్చును. అవతారపురుషు లందరును జీవన్ముక్తులే, సిద్ధులే కాని జీవన్ముక్తులు, సిద్ధులందరు నవతారపురుషులు కారు. అవతార పురుషుల పూజించుటన మూలమూర్తుల (దైవముల) పూజించుటయే. ఉదాహరణగ మూలమూర్తులగు శ్రీ దత్తాత్రేయావతారమగు శ్రీ నృసింహాసరస్వతుల లేదా శ్రీ వాసుదే

వానంద సరస్వతుల, శ్రీ నారాయణ మహారాజుల మున్నగు వారి పూజించుట, వారియంకితపు వ్రాతలచదువుటన శ్రీ దత్తాత్రేయ భగవానుని పూజించుటయే. జీవన్ముక్తులకంటెను ప్రత్యేక విశిష్టత నవతారపురుషులలో గాననగును. ఏలనజీవన్ముక్తులు తమ్ముతాములేదా కతిపయ మానవుల తరింపచేయ సమర్థులు. వీరిని జీవనదితో పోల్చనగును. కాని యవతార పురుషులన్ననో వారు కేవలము భగవానునిచే స్వయముగ భూలోకమునకు పంపబడినవారు లేదా భగవానుడే స్వయముగ పృథ్విపైకురికినవాడు కాన వేలుకాదు, లక్షలకొలది మానవుల నొక హిందూదేశమునకాదు, నొక అమెరికా దేశమునకాదు ప్రపంచమునంతను తన సత్సంకల్ప బలముచేతను నితరత్రపరివర్తన మొందించి ధర్మమార్గమునకు శాశ్వతముగత్రిప్పి తనతో గొంపోవు వాడు. ఈయవతారపురుషుని విస్తృతత్వమునకు సముద్రముతో పోల్చనగును.

ఇప్పుడసలు విషయమునకు వత్తము. ఆచార్యత్రయము ములో [illegible] నాదిశంకరులు శ్రీ శివావతారము రామానుజాచార్యశేషుని యవతారము, మధ్వాచార్యులు [illegible]దేవుని యవతారము, [illegible] నాథులు శ్రీ దత్తాత్రేయ[illegible] [illegible] [illegible] [illegible] శ్రీ దత్తాత్రేయుల [illegible] గౌ[illegible] [illegible]తారము, శ్రీహరనాథులు గౌరాంగప్రభు అవతారము

సమర్ధరామదాసు శ్రీఆంజనేయావతారము, శ్రీకులశేఖ
రాళ్వారు శ్రీకౌస్తుభాంశము (అవతారము) పురందరదాసు
నారదావతారము, నింబార్కాచార్యులు శ్రీసుదర్శనావతారము
అవ్వాయియను భక్తురాలు సరస్వతియవతారము. శ్రీ రమణ
భగవానులు శ్రీసుబ్రహ్మణ్యావతారమని నభివ్యక్తము. ఇటు
లనుటలో నాయాదైవతముల లేదా వారి వారి చిహ్నముల
సంపూర్ణాంశ లేక కళ మానవరూపమున దైవసత్తములుగ
విరాజిల్లుచున్న వీరిలో సంపూర్తిగ నెలకొని ఘనీభవించి వారి
వారిచే నొనర్పదగు కార్యముల నిర్వర్తింపచేయును. ఇట్టి యీ
ప్రతినిధుల లేదా దేవదూతల పూజించుటన మూలమూర్తుల
నారాధించుటయే. భగవానుని లేదా నావరాత్పరుని ప్రతి
నిధిగ వరలు నవతారపురుషుని పూజించుటచే ఫలమెట్టిదేడా
యులేక నొకేనొకటియై యబ్బగలదు. ఇందేమాత్రమును
సందియముగాని నాక్షేపణకు తావుగాని లేదు. ఈ విషయ
మును సర్వులు నికరముగ గుర్తింతురుగాక.

ఇక శివానందావతార మట్టము

(1) శ్రీసద్గురుశివానంద భగవానులకు "In adoration of animate Avathar Subrahmanya" యను నాంగ్లపద్యరూపమున శ్రీవిశ్వప్రభువు "శ్రీసుబ్రహ్మణ్యావతారమని" పాదసేవకులు జూన్ జూలై 1953 సం॥రము నాటికే తెలియపర్చిరి. ఇటులధీమాగా వెలిబుచ్చుటలో శ్రీభగవాన్‌రమణ మహర్షులు శ్రీ గణపతిమునీంద్రులచే శ్రీ సుబ్రహ్మణ్యావతారమని స్థిరీకరించినందున నంధానుకరణముగ, పిచ్చి పిచ్చిగ, మతివిభ్రమముతోడ ననిన మాటలు గావు. శ్రీ సద్గురు శివానందులు శ్రీ సుబ్రహ్మణ్యావతారమే ననుటకెన్ని యేని ఋజువులు కలవు. ఋజువు పుష్పముల కాలక్రమమున మీపాదపంకజముల కడ నమర్పింతుం. శ్రీ గురుదేవు లవతారపురుషులని తెల్పిన వ్యాసములెన్నియేని "పాదసేవకుల" వి×లవు కాని శ్రీ సుబ్రహ్మణ్యావతారమని స్పష్టపరచినది జూన్ జూలై 1953నాటి "In adoration of animate Avathar Subrahmanya" పద్యరచననుండి ప్రారంభము. గురుదేవుల విచిత్రపు టామోదములకై మనమందరము వేచియుందుము. సద్గురు కృపచేసి నామోదమయినది. ఎంత ధన్యులము!

(2) సప్తపురుషము (తరము) లనుండి వేదాంగమగు జ్యోతిషము వృత్తిగ వంశపారంపర్యముగ వచ్చుచు, ఘనతకె

క్కిన శ్రీ సరస్వత్యుపాసకులు జాతక, హస్తసాముద్రిక, సం
ఖ్యాశాస్త్రజ్ఞులు Astro-Palmo- Numerologist నగు
శ్రీ నేమాని శ్రీ రామశాస్త్రిగారు (శ్రీ సరస్వతీ జ్యోతిషాల
యము, దేవాలయంవీధి, కాకినాడ, తూర్పుగోదావరిజిల్లా)
వారు శ్రీ శివానందగురు భగవానుల జాతకరీత్యా జీవన్ముక్తు
లుగ, సిద్ధులుగ, నవమూర్తులుగ సోదాహరణముగ ప్రతిపా
ద్యమును బహుచక్కగ సిద్ధాంత ప్రకారము సమర్థించుచు
వ్రాసిరి. ఆంగ్లమున పాదసేవకులచే తర్జుమా యొనర్పబడిన
దైవజ్ఞుల వ్యాసము గల "Sivas Palm" పేజీ XXV
"దివ్యజీవనము" (పేజీ279) గ్రంథములో నే చదివి పరికించ
వగును. అది కేవలం కొంత భాగము మాత్రమే. మిగిలిన భాగ
ములు ప్రస్తావించబడు (సమగ్ర [illegible] యోగము." నవీన [illegible]
గనుడు [illegible]!" [illegible] [illegible] శ్రీ [illegible]
చంద్రప్రభావే శ్రీ శివానందులుగ [illegible] సవని పడెగారి.

"In conclusion, I must say that Swamiji (Sri Sadguru Sivananda Maharaj) is the incarnation of [illegible] born to protect Dharma and [illegible] his [illegible] through his [illegible] life" శ్రీ [illegible] శాస్త్రిగారి 19—7—56 [illegible] వ్రాసి [illegible] ఉత్తరమునకు [illegible]
స్వయం వ్రాత.

(లి) "పాదసేవకుస్తి" లాశ్రమమున చేరినదిలాగా యితు గత 3½ సం॥ లుగ ఉత్తర, పత్రిశాఖను నిర్వహించు భాగ్యమబ్బినందున ప్రపంచమందలి వివిధ భక్తకోటిద్వారా శ్రీ సద్గురుభగవానులు వెలువరుచుచుండెడి వివిధలీలలవరి కించు నదృష్టమేకాక "శివానంద లీలల" (Sivananda Lilas)ను మారుపేరుగ Story of Swami Sivananda యను నామమున సుమారు 300 అరటావుల కొక ప్రకట్న చైపుచేసి పదిలపర్చడమైనది. ఈలీలలు నము ద్రపుటలలవలె ననంతములు. ప్రతి నిత్యము లీలలతో మునిగి యుండు యుత్తరములెన్నియేని వచ్చుచుండ నెవిధముగ పదిలపర్చనెపరితరము (హే భగవాన్! నీవు వాస్తవికముగ నవతారపురుషుడవు. నిన్ను శరణాసుటతప్ప)? వాటిలోకొన్ని సద్గురుగ్రంథములలో తప్పనిసరిగ ప్రతి పుస్తకముచివర "Story of Swami Sivananda"లో గననగును. ప్రపంచమందలి వివిధ దేశములకు జాతులకు మతములకు చెందిన వయో, లింగ, వివక్షతలేక శ్రీ గురుదేవుల తమ సాక్షాదిష్ట దైవముగ భావించుచుండువారు వందలుకాదు, వేలకొలది గలరు. ఆంధ్రులు, తమిళులు, కన్నడులు, మళయాళీలు, గుజరాతీయులు, మహారాష్ట్రులు, బంగాళీలు (వంగ దేశీయులు) వైష్ణవులు, శైవులు, శాక్తేయులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు, జపాను, బర్మా, జర్మనీ, రష్యా, అమెరికా, ఆస్ట్రేలియా వగైరా విదేశములందలి వివిధ మతశాఖల వారు మున్నగువారందరును గురుదేవుల అనుయాయులే

(followers) వచ్చువరకు కొందరు శ్రీ గురుదేవులు తమపాలిటి శ్రీరాముడేయనియు, మరికొందఱు శ్రీకృష్ణుడేయనియు, వింకను కొందరు శ్రీ శివుడే వనియు, నింకా మరికొందరు గురునానక్, అల్లా, క్రైస్తు (ఏసు) యనియు, దత్తాత్రేయు లనియు, సుబ్రహ్మణ్యులనియు, వెంకటేశులనియు, దుర్గయ నియు, లక్ష్మియనియు, సరస్వతియనియు, స్వామినారాయణ (గుజరాతు వంగలిసిద్ధపురుషులు) యనియు, ధన్వంతరియ నియు, గౌరాంగచైతన్యనారాయణ (విష్ణువు) యనియు, సాయిబాబాయనియు రమణమహర్షులనియు, రామకృష్ణపరమ హంస యనియు, వివేకానంద అనియు, బుద్ధుడనియు, గాంధీమహాత్ముడనియు నంతర్యామియనియు, సర్వవ్యాపి, సర్వజ్ఞులు, సర్వశక్తిమంతులనియు నింకా నేమేమో తమ తమ మనోభీష్టయిష్టదేవతా లేదా మనోప్రీతిరీత్యా నోడలు మరచి స్తుతించుచు, శ్లాఘించుచు వ్రాయుఉత్తరములు ప్రతిని త్యము గణనీయముగ వచ్చును. ఇది "పాదసేవకుల" కల్పి తమెంతమాత్రమునుగాదు. శ్రీ గురుదేవుల దర్శనమునకు వచ్చువారెవరైననుసరే సర్వదేశములనుండి వచ్చు నిత్యఉత్త రముల తనిఖీచేసుకొనవచ్చును. ఈ యుత్తరములు వ్రాయు వారు ప్రపంచమంతటగల స్త్రీ పురుషులు, బాలబాలికలు, విద్యార్థులు, విద్యార్థినులు, వృద్ధులు మున్నగు సమస్తతర హాల, హోదాలవారు వీరువారను వివక్షతలేక నాంగ్లము నమాత్రమేకాక తమతమ మాతృభాషలలో నాధ్యాత్మికా

రోగ్య లౌకిక విషయములతోనింపి యుత్తరములవ్రాతురు. వాటికన్నిటికి శ్రీ గురుదేవులసూచనలు పర్యవేక్షణలతోడి గురుసంతకముతోడ జరుగును. ఇందొక విశేషమేమనసిద్ధులు, జీవన్ముక్తి పురుషులు ముఖ్యముగ నవతారపురుషులుమాత్రమే నిట్టి యఖండ సర్వవ్యాపకత్వమనెడి సంపదతోడనిండి నందరి డెందముల తమ లీలల విచిత్రరీతుల చూపుచుందురు. అటుల నుచో నింతకు ముందు నడిచిన నవతారపురుషులలో నెందఱ కిట్టి యఖండ వ్యాపకత్వము గలదని తోపవచ్చును. కాని వారు భౌతిక దేహముల లేనప్పటికి నిత్యసజీవులై వారి ప్రభావమీ రోజునరికి ప్రజలందఱ నుత్తేజమొనర్చుచునే యున్నది. ఇదియే వారిఘనత. దాని ఫలితముగనే ప్రపంచమంతట ముఖ్యముగ హిందూదేశములోని శివానంద భక్తకోటి తమ కుటుంబము లోని స్త్రీశిశువులకు "శివానందిని (Sivanandini) యనియు, పురుషశిశువుల శివానంద (Sivananda) యనియు గురుదే వుల నిరాటంకపు టనుమతినొంది నామమిడుటందరికి పరిపాటి.

(4) సద్గురుకృపను "పాదసేవకు" లచే నొక్కి చెప్పబ డిన పరమ సత్యమును శ్రీశివానంద భగవాను లామోదించి నటు లిదివరకు పలుసారులు చెప్పబడియేయున్నది. జీవన్ము క్తులగు వడలూరు రామలింగసిద్ధులు తిరిగి శ్రీ కుప్పుస్వామిగ జననమొంది (సన్యసించి శివానందులుగ బరగుచు పునర్జీ వన్ముక్తులుగ వరలుచుండి) రన దీనియర్థమేమి? అవతరించు

టకాదా? సద్వాక్కగు, శుభవాచోదాయగు "అవతార్" యను పెట్లసమంజనము. మీరేమీరే యోచింపుడు. ఇందుగమనించదగు విషయమేమన జీవన్ముక్తులు తిరిగి జన్మగొనిరన నది తమకోరకేమియునుగాదు. లోకసంగ్రహార్థముమాత్రమే అవతారపురుషుల విషయమున మాత్రమేనిటుల జరుగునుకాని నన్యత్రకాదు. ఉదాహరణకు నవతార అవతారపురుషులగు శ్రీగౌరాంగచైతన్య మహాప్రభువు శ్రీరాధాకృష్ణవతారమగు శ్రీ (కుసుమ) హరనాధ్గ తిరిగి జన్మించపలేదా? మహాత్ముల జ్ఞానుల జీవితచరిత్రల చదువునపుడు సరియగుదృష్టితో, పరిశోధనాబుద్ధి (Research Spirit) తో పరిశీలింపుడు. సర్వము నవగతముకాగలదు.

(5) ఈశ్వరుని (పరమాత్ముని) యొక్క పంచకృత్యము లెవ్వియన (1) సృష్టి (2) సంరక్షణ (3) వినాశము (లయము) (4) మాయచే నావరింపచేయుట (5) అనుగ్రహ కృపను వర్షింపచేయుట. ఇదే వ్యాసమున నింతకుముందు గురుభగవానులచే స్వయముగ తెలుపబడినటుల సృష్టికార్యముతప్ప మిగిలిన శక్తులన్నియు శ్రీవారికికలవు. ఆయన ప్రత్యక్షమున, పరోక్షమున నుండినా భూలోక దేవునారాధించువారి కిందలి సత్యమును స్పష్టమగును విదితమగును. అట్టిచో దైవము, నవతార మనగ వేఱుగ నెటు లతిశయోక్తిగ నెంచనగును?

(6) భగవానునియొక్క నారు లక్షణము లెవ్వియన 1 విశ్వర్యము (పరిపూర్ణదివ్యశక్తులు) 2 ధర్మము (అఖండ

సత్యనిష్ఠ) 3 సర్వవిధములగు ననవరత సంపత్తి 4 యశము (అతిశయమగు గౌరవ, కీర్తి, ప్రతిష్ఠలు) 5 జ్ఞానము (పరిపూర్ణ మగు నాత్మజ్ఞానము) 6 వైరాగ్యము (సంపూర్తి త్యాగము) ఇందలివన్నియు శ్రీగురుదేవులపట్ల నన్వయించును. ఏయొక్కటియు కొరతలేదు. కావననే గురుదేవ "శివానందులు" సర్వవిధముల "భగవాన్ శివానందులు"గ, "అవతార్ శివానందులుగ" వ్యవహరింపబడనర్హులు. ఇందెట్టి శ్లాఘనీయతయు లేదు. వాస్తవికతయే.

(7) పరబ్రహ్మమున కారోపితమైన గుణములుగాని గుణములుగలవు. అవి యేవన సత్, చిత్, ఆనందము, నిత్యము, పరిపూర్ణము. ద్విగుణజీవన్ముక్తులగు శ్రీ శివానందులు పై ప్రతియొక లక్షణముతో నిండియుండి సదా ప్రకాశింతురు. ఇట్టి పరిపూర్ణ నిర్గుణతత్త్వముగ బాహ్యమునకు సగుణమూర్తిగ నగుపడి తన దేహేంద్రియ మనోబుద్ధ్యాదులకు, ప్రాపంచికతకు సదా నతీతమై నిత్యచైతన్యసత్తాగ (Eternal conscious Spirit) సచ్చిదానందమయమై భాసిల్లువారు శ్రీశివానందులు. కావ "భగవాన్" యని "అవతార్" యని సంభోధించుటలో నెట్టి దోషముకాని, ప్రమాదముకాని, నాక్షేపణగాని లేదు. జీవన్ముక్తస్థితి యన సగుణారాధనద్వారా గాని, జ్ఞానికతీతమగు నిర్గుణారాధనద్వారా గాని పరిపూర్ణ నిర్గుణపరబ్రహ్మసాక్షాత్కారమందుటయే జీవన్ముక్తుల, సిద్ధుల, అవతారపురుషుల సేవల, పూజలనొనర్చుటన దైవమును ప్రత్యక్షముగ సేవించు

టయే, పూజించుటయే. శ్రీశివానందుల పరోక్షానుభవమెం దినసిద్ధజ్ఞానులు లేక యోగిజ్ఞానులు కాననే "భగవాన్", "అవతార్", "సిద్ధ", "మహర్షి" మున్నగునవి వాడుటెంతయు నుచితమే. నిండారుప్రేమమీరనీదివ్యపదములు(Divine terms) వాడువారిలో స్వార్థత నెంతమాత్రము సంకుచితదృష్టి తోనారోపింప జనదు.

(8) విదేశముల నింతవరకును జనకనే శ్రీగురుభగవానులు తాము హిమాలయ పర్వతములలో దాగునితరసత్సంకల్పబలముచే వేలకొలది మైళ్లదూరమునగల నాఫ్రికా, జర్మనీ యింగ్లండు, ఫ్రాంసు, గ్రీస్, జెకోస్లావేకియా, అమెరికా, ఆస్ట్రేలియా, ఫిజీదీవులు, జపాన్, బర్మా, యిండోనీషియా, మలయా మున్నగు విదేశములనుండి (హిందూదేశపు వివిధప్రాంతముల నుండి వచ్చువారిమాట నుడువబనిలేదు) పలుకష్టములకు నిబ్బందులకులోనై కేవలదర్శన,స్పర్శన వాగ్దీక్షలకు సమన్వయయోగాభ్యాసమునకు, సద్గురు కృపాకటాక్షాశీర్వాదములకు కొన్ని నెలలపాటాశ్రమమున నుండుటకై సంవత్సరము పొడుగున ప్రతీ నెల వచ్చువారల రెండు చేతుల వేళ్లపై లెక్కింపనగును. భరత ఖండేతరప్రదేశములనుండి, విదేశములనుండివచ్చి శివానందగురు దేవుల సేవించువారికనని సంఖ్యానము సంవత్సరములో గవ జాలము. ఇంతవరకు భారతభూమి పండించిన జీవన్ముక్తులలో వాస్తవికముగ నగ్రగణ్యముగు శివానందునింతింతధికతరముగ ప్రపంచపు మారుమూలల నహితమువలగొన సర్వులు గురు

భగవానుల సందర్శనసేవాభాగ్యము నొందుటకై వచ్చుచుం డుటపరికింప శ్రీవిశ్వప్రభువు ప్రత్యక్ష దేవదూత(Angel) యని తోపకమానదు. కేవల మవతారపురుషులు మాత్రమే నిటు లొనర్ప గలుగుదురు. కాని నన్యులుకాదు.

(9) శ్రీశివానందులు క్షేమ, కరుణ, జాలి, ఓరిమి, నమ్రత, ఈవి, దానము మున్నగు దైవికసంపత్తిలోని ప్రతియొకసాత్త్విక గుణమును కూడ నత్యున్నత స్థాయినొంది పరిపూర్ణతలో మిన్నుముట్టినది. ఆయనయొక్క తేజస్వంతమగు పుట్టుమచ్చ లేని మూర్తిత్వ (moleless Personality) మెటువంటిదైన ప్రథమసందర్శనముననే దివ్యదృష్టిలోనే చూపఱుల ముగ్ధుల చేయక మానదు. ఎంతరేగడలో ప్రశ్నకోటి పరంపరతోడ దాడిచేయుటకు (ప్రేమపూర్వకముగనే) వచ్చి శ్రీ "విశ్వప్రభువు" ను చూచియు చూచుటతోడనే తా మనుగదలచిన ప్రశ్నల వర్షమునంగతియు తమ్ముతాముగను మరచి ఏ దేకదృష్టితో నాయు నను మనసారగాంచుచు శివానందమయులై, శివానందశోభలో మగ్నమై శాశ్వతకులము శివానందశరణాగతులుగమారిన వారు బహుమందిగలరు. ఇదియొక ననాటంకమగు నవతారచిహ్నము.

(10) శ్రీశివానంద మహారాజులు శివానందనగరము (హృషీకేశము) ననేయుండి ప్రపంచమున వేరువేరు ప్రాంతములజర్మనీ, యింగ్లండు, ఆస్ట్రేలియా, గుజరాతు (ఘూర్జర దేశము) మున్నగుచోట్ల లింగశరీరముననేదా సూక్ష్మశరీరమున (Astral body or Subtle Body)భక్తులసమక్షమున ప్రత్యక్ష

మగుచుండుటయు, భక్తులభక్తిననుసరించి వారివారివాంఛల, కోరికలసిద్ధింప చేయుటమున్నగు వేలకొలదిలీలలు శ్రీయోగి శివానందు లవతారపురుషులుకాక నన్యముకాదని చెప్పకయే చెప్పును. ఈసందర్భమున "Homerwing" "Parables of sivananda' గ్రంథముల మచ్చుగ చదివిచూడుడు.

(11) హిందూదేశమువికాక కేవల విదేశముల బిరుదు లిప్పటివరకును 29 వరకు శ్రీ గురుదేవులకు గలవు. దీనినిబట్టి గురుభగవానుల ప్రభావము (Influence) విదేశముల నెట్టిదో నెవరికి వారూహించుకొనుడు. ఇప్పట్టున జ్ఞప్తి యుంచుకొన వలసినదేమన శ్రీగురుదేవు లింతవరకు సన్న్యాసము గైకొనిన ననంతరము(సన్న్యాసాత్పూర్వము మలయాలో డాక్టరుగ పని చేసిరి) విదేశములకు, హిందూదేశపు టావలికి జనియుండలేదు. స్వామీజీ మహారాజులు విదేశీయుల దృష్టిలో నెట్టి యున్నతో న్నతసింహాసనారూఢులో తెలిసికొన వలయునన్న పూర్తి వివరములకై "Yogi Sivananda"యనుగ్రంథమును చదువుడు భగవత్ప్రతినిధులు దేవదూతలు, అవతారపురుషుల ప్రతిభ స ర్వత్రయుండును, కేవలము స్వదేశము, స్వరాష్ట్రమున మాత్రమే గాదు. వారెటకుజనినను, జనకపోయినను సర్వులు జోహారు లొనర్చుచు, నడుగులకు మడుగులొత్తుదురు. వారేమికోరక పోయినను ప్రపంచమందలి సమస్తము వారివద్దకువచ్చి చేరును. వారిలోకహిత సత్సంకల్పబలమెట్టిదన వారిచే నడుగబడకనే వారికి వలయునదంతయు నాయాసమయముల వారిసన్నిధినాత్ర

యించితీరును కాన ఇది సద్గురుసమక్షమున ప్రతినిత్యము బహి
రంగమగు విచిత్రము "అవతార్ శివానంద" యనుచో నెట్టి
కుత్సిత స్వార్థప్రయోజనములతో నవబడినది గాక తమ్ముతా
ముద్ధరించుకొనుటకు మాత్రమే, సద్గురు కేవల కరుణాకటాక్ష
ప్రసాదము, లభ్యమొందుటకు (యిది స్వార్థ మనిపించుకొన
జాలదని. గుర్తింతురుగాక) మాత్రమే వినియోగించుచుండిన
వారగుచురనుటలో నెట్టి సందియము లేదు. (12)వడలూరు (దక్షి
ఆర్కాటుజిల్లా) కు చెందిన శ్రీ యోగిశుద్ధానంద భారతిగారు,
వాల్తేరునకు చెందిన శ్రీ ఓంకార్ స్వాములవారు మాండ్యా
(మైసూరు సంస్థానము)నకు చెందిన శ్రీ నిరంజనానందస్వాము
లవారు మున్నగువారెందరెందరో మేము నడు పాత్రములు
మావి కావు, మీవే; మేము చేయుపనులు మావి కావు, మీవే;
మేము మీకు భక్తి పురస్సరముగ సమర్పించునవి మావి కావు,
మీవే, మేము మీపాదదాసులము, మేము మీభక్తకోటిలో
నివారము...... యీ మొదలగు పరమపూజనీయ మహాత్ము[illegible]
ప్రా[illegible] [illegible] యొకలను. ఇట్టివి చదువుకొనిన [illegible] తిరేకమున
[illegible] గను[illegible] [illegible] ఎవరైన [illegible] హే [illegible]
[illegible] ! [illegible] — [illegible] ఎట్టి [illegible]
[illegible] ఇవన్నియు తెలుపుచున్నవి [illegible]
[illegible] [illegible] పాదాక్రాంతులని, సామ్రాట్టులని, చక్రవర్తి
[illegible] [illegible] భాగ్యములని, [illegible] తారల [illegible] స్పష్టపర[illegible]

లేదా ? అవును, నిజమే.

(13) Sivananda - Apple of love & peace;
Sivananda - the lord incarnate ;
Sivananda - the world Saviour;
Sivananda - the modern world prophet;
Sadguru Sivananda; yogi Sivananda;
Sivananda , the mystic, sage & yogi;
Sivananda - the guiding star; Sivananda - the
modern messiah.

మున్నగు సద్గురుజీవిత గ్రంథము (Biographies) లిప్పటికి ప్రచురితమైనవి సుమారు 40 వరకు నుండును. ఇంకను మరి యొక అరడజను (6) జీవితగ్రంథములు వెలువడనున్నవి. 9పత్రి కలు ఆంగ్ల, హిందీ, అరవభాషలలో శివానందాశ్రమ ముద్రణా లయము నుండి నడుచుచున్నవి. ఇవిగాక మలయా, యిండో నీషియా, జినీవా మున్నగు విదేశభాషలలోసహితము శ్రీశివా నందాశ్రమ తరపున పత్రికలు నడుచుచున్నవి. శివానందాశ్రమ తయారగు నాయుర్వేదమందులు, ప్రచురణలు, దేశ, విదేశముల, ఖండఖండాంతరముల విరివిగ వినియోగమగుచున్నవి. ఇప్పటికి 300లకు తక్కువకాని యాశ్రమగ్రంథ ప్రచురణలుగలవు. మొత్త మున 250 వరకు దివ్యజీవన సంఘశాఖలు స్వదేశ, విదేశముల గలవు. ఇంతవరకు వేలుకాదు, లక్షలాదిగ వివిధ స్వదేశభాష లగు హిందీ, గుజరాతీ, కన్నడము, తెలుగు, అరవము (తమి ళము), మళయాళము మున్నగువాటిలో మాత్రమే కాక నాంగ్లమున నింకా నితరత్ర కరపత్రములు పొత్తములును నాధ్యాత్మికజ్ఞానవ్యాప్తికై నుచితముగ పంచిపెట్టుటకు ప్రచు

రింప బడినవి ప్రచురింపబడుచున్నవి. మున్ముందును ప్రచురింప బడును. 1 లక్ష రూపాయలకు పైబాటుగ విలువచేయు గ్రంథములు 8 వేల రూపాయలకుపై దాటుగ విలువచేయు నాయుర్వేదౌషధములు (ఆశ్రమతయారు) ప్రతి సం॥ర ముచితముగ స్వదేశీయులవారికి పంపబడును. స్వదేశ విదేశ భాషలలో గురుదేవులు వ్యాసములు సందేశములు వగైరా ప్రచురితములు కాని పత్రికలు లేనే లేవనిన నతిశయోక్తి కానేరదు. ప్రతినెలయు వందలాదిగ వ్యాసములు భారత దేశీయ, విదేశపత్రికలకు జనుచుండును. జర్మనీ, ఫ్రెంచి, రష్యా, బర్మా, యిండోనీషియా, స్పానిషు, డచ్చి మున్నగు వివిధ విదేశీయభాషలలో సద్గురుగ్రంథములు తర్జుమాయొనర్చ బడి ప్రచురింపబడినవి. స్వదేశపుటన్ని ముఖ్యభాషలలో సద్గురు గ్రంథములు తర్జుమాయొనర్చబడినవని గాని యొనర్చబడుచున్నవనిగాని వేరే తెలుప బనిలేదు. దేశీయభాష లన్నటిలో తర్జుమాగ్రంథములు ప్రచురింపబడినవి. ఉదాహరణకు ప్రస్తుత Integral yoga (సమన్వయ యోగము) అనుగ్రంథమేడు దేశీయభాషలలో ప్రచురింపబడుచున్నది. శివానంద ముద్రణాలయము (Printing Press) జర్మనీ, దక్షిణాఫ్రికా, బెంగుళూరు మున్నగు ప్రదేశముల కలవు. విదేశముల నాశ్రమతరపున పత్రికలు నడుపుచుండుటయేగాక, హిందూ దేశభాషలలో సహితము శివానందాశ్రమ తరపున పత్రికలు (నాంగ్లమున) మాత్రమేకాక నడుపబడుచున్నవి. శివానందయోగ వేదాంత

గురుకులము లాస్ట్రేలియా, అమెరికా, యింగ్లండు, లాట్వియా మున్నగు ప్రాంతములలో నడుపబడుచున్నవి. దినప్రమాణపు 24 గంటలలో 4గంటల కాలము రాత్రిపూట యోగ వేదాంత ముద్రణాలయమునకు విశ్రాంతిసమయమగును. తక్కిన యప్పుడెప్పుడు విశ్రాంతి లేనక పరిశ్రమించుచు "How to cultivate-virtues and eradicate vices" మున్నగు గ్రంథముల ప్రపంచమంతట వ్యాప్తిగొనుటకై యెవరో నొకప్రపంచమందలి క్షేమాలనోగలనొక దాత (Donor)ద్వారా వెలువరచబడుచునే యుండును. ప్రపంచమంతట నన్ని హోదాలు, నన్ని తరహాలు, నన్ని మతసాంప్రదాయములు, నన్ని యాశ్రమ(చతుర)స్థుల, నన్ని జాతులవారును స్త్రీపురుష, బాల, బాలిక, వృద్ధ, విద్యార్థి, విద్యార్థిని, నిరక్షరకుక్షి యను భేదములేక సర్వులు శిష్యులుగ గలరు. కోరినంతమాత్రమున నే యుపదేశమొసర్చియు(పోష్టుద్వారా గాని, స్వయముగాని) శిష్యులుగ నొనర్చియు సర్వుల సంతన [illegible] గురుదేవుల [illegible] మాత్ర [illegible] సంవత్సర [illegible] నొక [illegible] [illegible] [illegible] [illegible] శక్తా [illegible] శివానందభగవానునకు వివిధరకముల కానుకలు వగైరా సమ

ర్పించువారి కంతుండదు ఇది పొగడ్తకాదు. వాస్తవిక విష
యము. ఇట్టియఖండ విశ్వప్రజాప్రేమ అవతారము యొక్క
లక్షణము.

(14) పిల్లలతోడ పిల్లలుగ, పెద్దలుతోడ పెద్దలుగ, స్త్రీల
తోడ స్త్రీమయముగ, ప్రకృతితోడ ప్రకృతిమయముగ లీనమై
చూపట్టుదురు. ఎటులన వ్రాతద్వారా తెలుపు టశక్యము. ఎవ
రికివారే నాశ్రమమును దర్శించి యథమమొక మాసము లేదా
నొకపక్షము (15రోజులు) సద్గురుసమక్షమున గడపిన పై వ్రాత
లందలి సత్యమును బహుసామాన్యముగ మాత్రమే చిత్రించి
నటుల గ్రహింపగలిగి గురుసమక్షమున నున్నంతకాలము
హార్దాతిశయమున మైమరతురనుట కెట్టిసందియముండదు. పై
విచిత్రప్రవర్తన నాయనలోగల, నాజగత్ప్రభువులోగల గొప్ప
విశేషము ప్రత్యేక వ్యక్తిత్వ (Separate Individuality)
మాయనలోనెంతమాత్రము నేనమయమునగానరాదు. సర్వదా
సర్వాలింగనత్వము (all-embraciveness) సర్వసమిష్టిత్వము
(All-inclusiveness) సర్వసమన్వయత్వము (allround integrality or synthesis) మానవరూపధారియగు శివా
నందభగవానునిలో గానవగును. అవతార చిహ్నములలో నిది
యొకటి.

(15) ప్రతినిత్యమాశ్రమస్థులకు నాశ్రమేతరులకు సరా
సరిని 200కు పైగా రెండుపూటల భోజన వసతులువగ్గిరా

"లేద" ను ముక్క లేకుండ నిండారు హృదయముతో నొసగు
చుందురు. వేసవికాలమునకుచో 300 కుపైబడియుండును. కేవ
లము ప్రజాదరణ, ప్రజాభిమానము, ప్రజాసహాయముపైననే
నాశ్రమము నడుచుచున్నది. తెలుపకూడని విషయమైనను
వివిధ వారపత్రికలు వగైరాలలో వివరముల గొన్నిటి ప్రచు
రించినందున దాని నూతగగాని సరాసరి నాశ్రమవు నిత్యా
దాయమున నొకటింబావురెట్లు నిత్యవ్యయమని విన్నవింప
సాహసింతు. సర్వాంతర్యామియగు సద్గురు భగవానులు
పాదసేవకుల క్షమింతురుగాక! దానిని బట్టి గురుభగవాను
లెట్టి యుదారులో, నవతార మూర్తులగునో కాదో, నిట్టి
యంతర్జాతీయాధ్యాత్మిక సంస్థ (international spiritual-
institution) ను సమర్థించుచున్న గురుదేవులెట్టి తపస్సం
పన్నులో, అమోఘమగు సిద్ధసంకల్పులో ననివార్య సంకల్ప
సిద్ధులో నొకపరి సముద్రాగాధమునకువలె కొలువ సాహ
సింపుడు. ఆర్థిక పరిస్థితు లెటులున్నను, సక్రమముగ, యథా
రీతి వివిధ భంగుల నిరంతరదానము తప్పరానిది. హేగురు
భగవాన్! మిమ్ముల బొగడ నాదిశేషునికి కాదుకదా త్రయస్త్రిం
శత్కోటి దేవతలకైన బొగడదరమా! సదామీయాశీర్వచన
ములు మీ "పాదసేవకుల" పైన మీ సమస్తేతర సృష్టిజాలము
పైన నుండుగాక! మీరు చిరంజీవులై నాయురారోగ్యభాగ్య
ములతోడ మనెదరుగాక! మీ యావత్తు భక్తకోటి (మీ

"పాద సేవకుల" తో సహా) మోక్షమున కపరనామమగు శివా నంకత్వము (sivanandahood) నీజన్మముననే బడయుదురుగాక!

పైన నుడువబడి నటుల 1930 లో నాత్మ సాక్షా త్కారమొంది, భగవదా దేశమున 1936లో దివ్యజీవన సంఘము (Divine Life Society) స్థాపించి శిష్యులు, దివ్యజీవన సంఘశాఖలు తదితర రీత్యా ప్రపంచమంతట నల్లుకొనిపోయి నంతర్జాతీయసంస్థగా (inter national organisation) పరిణమిల్లి నెన్నెన్నియో విధముల, నెన్నెన్నియో తీరుల నమానుష (superhuman) కృత్యముల నొనర్చుచు ప్రపంచ సేవ నొనర్చుచున్న శివానందులను భగవానులని నవతారమని గాక వేఱెటుల భావింప శక్యము.

మీరు దేనినైతే భగవానుడనుచున్నారో నెవనినైతే సాక్షియంతర్యామి యనుచున్నారో నేదైతే ప్రకృతిమయము ప్రకృత్యతీతమని యనుచున్నారో నావాస్తవికసత్తా (spirit) యే శివానందులుగాని పాంచభౌతిక శరీరముతో కూడిన మానవ మాత్రులు శివానందులుకాదు. ఈవిషయము నెవ్వడును మరువక, శివానందమగ్నచిత్తులరై యుందురుగాక!

కళ, నంగీతము, నృత్యము, భౌతికవిజ్ఞానము, ప్రకృతి యందలి సౌందర్యమంతయు ఘనీభవించి నాయనలోని "విశ్వ ప్రభువు" లో మూర్తీభవించెనా యని ప్రేక్షకులకు (specta tors) తోపచేయును. ప్రకృతిలోనైక్యత,శోభనమరనత (unity

grandeur and uniformity) చూపగల నవమానప్రజ్ఞ గల ప్రకృతి ప్రేమి. ఆయన భావ ప్రపంచమునంతటిని తరచి తరచి వెలువరచని విషయమేమియులేదు. ఎవరెన్ని తికమకలుగ స్వంతములుగ భావించుచు చిత్రవిచిత్రభాషలలో చిత్రవిచిత్ర భావముల తెలియపర్చినను విధిగ, తప్పనిసరిగ, నిస్సందేహముగ "శివానందవాఙ్మడి ప్రపంచము"లోనవి తప్పక చేర వలసినవే. శివానందులు వెలువరచని భావములు లేవు. ఆయన ప్రేమించని ప్రకృతివస్తువు (పదార్థము) ను గనజాలము. ఆయన భక్తులకై కోరిన కోర్కెల నీడేర్చగలసర్వసమర్థులగు నవతార పురుషులని నొకింత "శివానంద" సద్గురు మహామంత్ర జపము నొనర్చిన తమ నిజమగు దివ్యసత్తా చూపకుండుట లేదా తటస్థముగ (Passive) నుండుటను మన మెరుగనేరము ఇవన్నియు నా "విశ్వప్రభువు" యొక్క సర్వవ్యాపకత్వము, సర్వజ్ఞత్వము, సర్వశక్తిత్వముల వెల్లడిచేయుగలవు. ఇవన్నియు నవతార శివానందగ నాయనను సంబోధింప ప్రోద్బలము చేయకమానవు.

(17) అవతార పురుషులగు మతత్రయాచార్యులగు శంకర, రామానుజ, మాధ్యులవలె శ్రీ గురు భగవానులును ప్రస్థానత్రయమగుగీత, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రములకు నాంగ్లమున నత్యద్భుతమగు వ్యాఖ్యానముల్వ్రాసిరి. వాటి కవియే సాటిగాని వేఱొకటి గావు. ఇవి కూడా శ్రీ గురుదేవుల అవతారమూర్తిత్వమును వ్యక్తపరచును

శ్రీ గురుదేవులు 300 పుస్తకములు వ్రాసి ప్రచురించిరన (యింకా ప్రచురింపవలసిన 50 వరకు నుండును). నాశ్చర్య మొదవక మానదు. గ్రంథరచనలకై నేదియో నొకటి వ్రాయుచుండని దినముండదు. ప్రపంచము మొత్తముపై శ్రీ గురుదేవులాధ్యాత్మిక విషయములపై వ్రాసినటుల నితరు లేయొక్కరును ప్రపంచము మొత్తముమీద నాధ్యాత్మిక విషయములపై గాని నితరవిషయములపై గాని వ్రాసియుండరనిన నతిశయోక్తిగాదు. ఇది కేవలము దైవమొనర్చుచున్నదియే. మానవమాత్రు లొనర్చుచున్నది గాదు.

(18) శ్రీ గురుభగవానులు బరోడాలో చీరెను నహమ్మదాబాదు కఱ్ఱపాదుకలను, ఫోటోను సత్సంగ సమయమునవాడు తమపెద్దసైజు ఫోటోనుండి సచేతనమూర్తియై ప్రసాదించుట, రుమాళ్లలును చంద్రకాంత మాతాజీయొక్క ధ్యానపూర్వక జోడించిన రిక్తహస్తములలోనికి సమాధి స్థితి యందు పడవేయుట (ప్రసాదించుట) యు శ్రీ గురుదేవులు యోగసిద్ధులని తెలుపకయే తెలుపును. అట్టిచో శ్రీవారి నవతారపురుషులన భక్తకోటి నెవరాక్షేపింప ముందుకురా సాహసింతురు? గుజరాతీ భక్తులగు శ్రీ సుమంత్ గారు వారి సతీమణి యగు "చంద్రకాంత" గారును పైన పేర్కొన బడిన "పాదుకల, రుమాళ్లు, చీర" భక్తజనారాధనార్థమై వదిలవరిచిరి. (ఇట్టి నితర వర్ణితమగు లీలలకై పే. ని గనుడు).

(19) ఔరంగబాదు (దక్కను) లో నుండగా 1947లో శ్రీతిరుమల వెంకటేశ భగవానులు "పాద సేవకుల" కు కలలో నొక ప్రత్యక్ష సందేశ మొసగిరి. వివరములు శ్రీగురుదేవు లకు మాత్రమే వ్యాసములు ద్వారా 1954—1955లలో తెలుప బడినవి. వాటిని వెలువరచ రాదనుదనను, వెలువరచదలచినను శ్రీ వెంకటేశభగవానుల యాదేశముగాని, నంతరాత్మప్రేరణ గాని, సద్గురభగవానుల యాజ్ఞగాని లేనందున తెలుపమాను చుం. సంపూర్తిగ తెలుపరానిదైనను నొకింత నజ్ఞతచే తెలిపినందు లకు శ్రీతిరుపతి వెంకటేశ్వర భగవానులు వారి యవతారావతర మేయనబరుగు శ్రీశివానంద భగవానులవారి బిడ్డడగు "పాద సేవకుల (స్వామిశ్రీనివాసానందసరస్వతి) క్షమింతురుగాక! ఈ ప్రత్యక్ష దివ్యానుభవపు తదుపరి సాహాపూర్, బెల్గాము (Shahpur - Belgaum) నుండి 1948లో నుత్తరపత్రసాంగ త్యము ప్రారంభమై భగవదాదేశమునంది సద్గురు చరణకమల శరణాగతుడ నగువరకు నిరాటంకముగ కొనసాగినది. ఈదివ్యా నుభవమును భగవద్వాణిద్వారా శ్రీగురుదేవులు ప్రత్యక్షఅవ తారపురుషులని ఋజువు పర్చును. వివరములు పూర్తిగ తెలుప జాలకపోయినందులకు సద్గురు సచ్ఛిష్యులగు మిమ్ములనందర నన్యథా భావింప కుండ గలందులకు ప్రార్థించుచున్నాను.

ఓం

శ్రీ గురుదేవుల

హర్షింపదగిన నామోదము

(20) సప్తమచాతుర్మాస్య దీక్షాంతకానుకగ శ్రీగురుదేవులకు 15-11-56 న సుమారు 9-30A. M. కు (ఉదయము) కొన్ని పవిత్రస్ఫురణల తెలిపితి. అవియేవన

(1) శ్రీగురుదేవులు శ్రీసుబ్రహ్మణ్యావతారమనియు, నది "పాదసేవకుల" నూటికి నూరుపాళ్ల (100%) నిశ్చితాభిప్రాయమనియు శ్రీభగవాన్‌రమణ మహర్షులు శ్రీసుబ్రహ్మణ్యావతారమని ఋజువుపడ దానిసంధానకరణమొనర్చి పలికినది గాదనియు, జూన్, జూలై 1953 నుండి శ్రీగురుదేవులు శ్రీసుబ్రహ్మణ్యావతార మనెడి "పాదసేవకుల" భావనపట్లగల ప్రత్యక్ష ఋజువులు పదిలపర్చబడినవనియు, ఋజువుల మొత్తము సుమారు 12 వరకు నుండుననియు శ్రీపురోహిత్ స్వామి శ్రీనారాయణ్ జీ మహారాజె (ఖేడ్‌గాం) శ్రీవాసుదేవానందసరస్వతి, శ్రీనృసింహసరస్వతి, శ్రీమార్తాండమాణిక్య ప్రభువుమున్నగువారు శ్రీదత్తాత్రేయావతారమైయుండ శ్రీగురుదేవులను కూడ సహేతుకముగ శ్రీసుబ్రహ్మణ్యావతార మనుటలో నెంతమాత్రము తప్పులేదనియు తెల్పిరి. ఇదిప్రథమ స్ఫురణ.

(ii) ఇంక రెండవస్ఫురణ యేమన శ్రీసుమంత్ గారు ఖాహాటమొనర్చినటుల శ్రీగురుదేవులేగాని నీజన్మతో కలువు కొని మూడు జన్మలుగ జీవన్ముక్తులుగ భాసిల్లుచుండుచో శ్రీ గురుదేవులు ప్రథమజన్మమున 63 గురు నాయనారులలో నెవరోనొకరయి తీరవలెననియు, 12 గురాళ్వారుల లోని వారెంత మాత్రము కాదనియు, నీస్ఫురణ 31-10-56 బుధ వారమున 1-30 P. M. కు సుమారయినదియు ద్వితీయ జన్మమున సిద్ధపురుషులగు రామలింగస్వామి వారేననియు, నితరు లెవరును కాదనియు, తృతీయమగు నిప్పటి జన్మమున తిరిగి జీవన్ముక్తులుగ భాసిల్లుచుంటి రనియు సుస్పష్టముగ తెల్పితి. ఇవన్నియు నింగ్లీషున టైపు కొట్టి 15-11-56న. 9-30 A.M.కు సమర్పించితి.

దానికి ప్రతిఫలముగ 16-11-56న సుమారు 9-30 A.M (ఉదయము) శ్రీ గురుదేవులు వ్యంగ్యముగ నితరులకెవరికి నేయుద్దేశముతో ననినది బోధపడనప్పటికి పాదసేవకులకు విశద మగు నటులగు స్పష్టముగ పలికిరి. అవియేవన నొక సోదరసేవ కులతో (Bring a chair bring a chair) (కుర్చీతీసుకురా, కుర్చీతీసుకురా) ...1, 2, 3, 4, 5, సార్లకు తక్కువ లేకుండ చెన్నపట్టణమునుండి యొకరురాగా ననిరి. సాధారణ విషయముల నొకసారి మాత్రమే నుచ్చరింతురు. అట్టిది యొకసారిగాదు, రెండుసార్లుగాదు, నాలుగైదుసార్ల నిరి. ఇంకను మానసికముగ తమ యెదుట దూరముగనున్న

"పాద సేవకులు" సందేహించుచుండ Professor of Madras university) Author of History of Indian Music అని నొక్కొక్కటి రెండేసి పర్యాయములు నుచ్చరించిరి. "History of Indian Music" అనుట తోడనే "పాద సేవకుల" సమస్త శంకట తీరినది. ఏలన నొక శిష్యులపై నామపు టాంగ్లగ్రంధముగు "History of Indian Music" శ్రీ సిద్ధ రామలింగేశ్వరస్వామివారుమున్నగువారిజీవితచరిత్రలు కలవు. ఇది వరకే చదివియుండిన దానిని వెతకి చదవమనిగాని చదివి యుంటివనిగాని మౌన సందేశము ఇంకను తమ దర్శన మునకై వచ్చిన Manager Ramanashram నింకానేమో మో నొక్కొక్కటి రెండుసార్లుగ నందఱకు వినబడు నట్లుగ "పాద సేవకుల" కై ప్రత్యేకోద్దేశముతో బలికిరి. ఇవన్నియు నామోదిత చిహ్నములే. ఇట్టి విచిత్ర సందేశములకై నల వాటు పడిన "పాదసేవకులు" పొరబడుటెంత మాత్రము లేదు. శ్రీగురుదేవులు రెండుస్ఫురణల నామోదించుటచే మనము కాదు ప్రపంచమంతయు ధన్యమైనది. ఇందేమియు సంది యము లేదు. సర్వులు సద్గురు శివానంద భగవానుల పాదా క్రాంతులై జన్మముల సఫలమొనర్చు కొందురుగాక! ముందు శ్రీగురుదేవులు శ్రీసుబ్రహ్మణ్యావతారమనుటకు ఋజువులు ప్రకటింపబడును.

బోలో అవతార్ శివానంద భగవాన్‌కీ జయ్!

10-30 P. M. 16-11-56 Friday

16-11-56 న పై రెండుస్మరణలు నామోదింపబడినటుల "పాదసేవకుల" కు సుస్పష్టమైనదిగాన నింకను సంతృప్తికరముగ నుండుటకై 15-11-56 న తెలుపుచేసిన కాగితమును (నీదగ్గఉనుంచమని చూచి నలిపి తిరిగియిచ్చివేసిన) 17-10-56న పాదసేవకులకు మహాపవిత్రమగు శనివారమున పత్రికలకై పంప దలచితినిగాన నామోదచిహ్నముగ సంతకము బెట్టుడని కోరితిని. కోరుటయే తడవుగ "అ" మొదలు "క్ష" వఱకు, "A" మొదలు "Z" వఱకు, తొలిపాదము మొదలు నాఖరిపాదము వఱకు పరికించి కాగితమంతయు తెలుపుతో నిండినందున "ఎట సంతకము బెట్టుట?" యనిప్రశ్నించి కాగితపుకుడిభాగమున నొకింతస్థలము మిగిలినందున సంతకముబెట్టిరి.

ఇదేవిధముగ నింతకుముందు 20-8-1956న దేవేంద్ర పాలెము దివ్యజీవన సంఘశాఖకు ప్రచురణకై "ఆదర్శస్త్రీ-స్త్రీ ధర్మము" పంపబోవుముందఱ విషయసూచికను తయారుచేసి "పరమసత్యము" గూర్చి Approved "grand truth" నందు చేర్చితి. Y. V. F. U. Press (ప్రచురణాలయము) నకుగాని పైచోట్లకు ప్రచురణకైగాని పంపబడు విషయము తప్పనిసరిగ నాయన పర్యవేక్షణ, సంతకములతో మాత్రమే జనవలసి యున్నది గాన దానిని క్రమముగచదివి నామోద చిహ్నముగ దానిపైన నింతకుపూర్వము సంతకమొనర్చిరి.

ఇప్పుడొకవరి సంతసపూర్వకముగ నెమరువేతును (పునర్విమర్శింతు) (1) శ్రీ శివానందభగవానులు శ్రీసుబ్రహ్మణ్యావ

తారము. (2) శ్రీ శివానందభగవానులు తమతొలిజన్మమున ముక్తపురుషులగు 63 గురు నాయనారుల శివభక్తులలో నెవరో యొకరు. సుందరమూర్తి నాయనారు, కన్నప్పనాయనారు, జ్ఞానసంబంధనాయనారు మున్నగు సాంప్రదాయమునకు చెందినవారు 12 గురు ఆళ్వారులగు వైష్ణవ సాంప్రదాయము వారు కాదు. ద్వితీయజన్మమున సిద్ధపురుషులగు శ్రీ వడలూరు రామలింగస్వామివారు. తృతీయ జన్మమున ననగా ప్రస్తుత జన్మమున పునఃపునర్జీవన్ముక్తులైన శ్రీ శివానందులు.

ఇదియింతవరకును పాదసేవకులచే సమర్పింప నామోదింపబడిన విషయములు. ఇవి పొరబడి వెలువరిచిన దురభిప్రాయము లెంతమాత్రమునుగావు. గురుదేవులయొక్క నామోదచిహ్నముగా శ్రీ వారి (గురుభగవానుల) సంతకముతో పై విషయములుగల రెండుపత్రములు (ఒకటి టైపు కొట్టినది, రెండవది సిరావ్రాత) "పాదసేవకుల" చే పదిలపర్చబడినవి. కాన దానినిబట్టి విశదమగునదేమన శ్రీ గురుదేవులు త్రిగుణ జీవన్ముక్తులు (Treble Jivanmukta) అనగా నీజన్మతో కలుపుకొని మూడు జన్మలుగ జీవన్ముక్తులుగ భాసిల్లుచున్నారు. ఇందెట్టి సందియములేదు. స్వార్థముతో కూడిన పొగడ్తకాదు. ఇట్టి మహాపురుషుల "అవతార్ శివానంద" యనిన నతిశయోక్తియెటులగును? సాక్షాచ్ఛివానంద స్వరూపులరగు పాఠకభక్త బృందము "పాదసేవకుల"

పట్లనెట్టి దురభిప్రాయము గొనకుండగలందులకు, మీయంద
ఱతోపాటు, "పాదసేవకుల" కూడ మానవజీవిత లక్ష్యమగు
నాత్మసాక్షాత్కారమీ యొకేయొక జన్మమున లభ్యమవ
గలందుల కాశీర్వదింప మీపాదకమలముల నెడ పునఃపునః
సాష్టాంగ ప్రణతుల మనఃపూర్వకముగ నొనర్చుచు విరమించు
చున్నాను. సదరు కృప యింకను నదనముగ లభ్యమగుచో
నెక్కువ వివరముల కాలక్రమమున వెల్లడింతు.

బోలో "అవతార్ శివానంద భగవాన్"కీ జయ్!
బోలో "దివ్యజీవన్ సంఘ్" కీ జయ్!
బోలో "సనాతన ధర్మ్"కీ జయ్!
బోలో "విశ్వకోటి" కీ జయ్!

శివానంద గీత

....○....

అనువాదము :

వంకిన రామదాసుగారు

(స్వామి ఆత్మ స్వరూపానంద)

ఓం 1-1-1946

అప్పయ్యదీక్షిత్ వంశములో దక్షిణహిందూ దేశములో చెన్నివేల్లిజిల్లా, పట్టమదాయి యను గ్రామములో 8-9-1887 సం॥న పి. యస్. వెంగు అయ్యారు, పార్వతీ అమ్మాళ్ కు జన్మించితిని నా జన్మనక్షత్రము భరణి.

బాల్యదశలో చాలా చెడ్డవానిగా అల్లరిపిల్లవానిగా యుంటిని. తిరుచునాపల్లి యస్. పి. జి. కళాశాలలో శ్రద్ధగా విద్యనేర్చుకొంటిని. పదిసంవత్సరములు మలయాసంస్థానములలోడాక్టరుగా యుంటిని. ఋషికేసులో 1924 వ సంవత్సరములో సన్యాసము పుచ్చుకొంటిని.

15 సంవత్సరములు తపస్సు, ధ్యానము చేసితిని. 10 సం॥లు ఉపన్యాసములు యిచ్చుకొంటూ సంచారము చేసితిని. 1945 సం॥న ప్రపంచకములో సమస్తమతముల సంఘమును 1936 సం॥న దివ్యజీవనసంఘమును నేను స్థాపించితిని.

శివానంద

ఓం 2-1-1946

స్వభావసిద్ధముగ నేను పరిపావరీతిగ నుందును. అందు చేత అందరితో కలసి పోదును. అందరిలోను నేను ఒకడౌదును. నేను యెప్పుడు సుఖముగా, సంతోషముగా, యుందును. ఇతరులనుగూడ సుఖవంతులుగా, సంతోషవంతులుగా చేయు దును. నేర్పుకో దగిన చమత్కారములు నానిండా యున్నవి చమత్కారముద్వారా సంతోషమును విరజల్లుదును. అంద రిని గౌరవింతును. ప్రప్రధమునసే అందరికి నమస్కారములు చేయుదును.

తియ్యగా, నెమ్మదిగా యెల్లవేళలనూ మాట్లాడుదును. వేగముగా నడుచుదును.

పనిచేయునప్పుడు, నడుచునప్పుడు, జపమును, ధ్యాన మును సలుపుదును.

శివానంద.

ఓం 3-1-1946

నేను యెప్పుడు కష్టపడువాడను. పనియుంటే చాలా అభిలాష. పూర్తిఅయ్యేవరకు పనిని నెప్పుడు విడువను. ఏ పనిని రేపుచేదామని యాపుచేయను. అప్పుడే యిచ్చుటే దానిని పూర్తి చేయుదును. పనులచేయుటందు మిక్కిలి చురు కుగా యుందును. నాలోని సేవా యుత్సాహమును అణచుకో లేను. సేవలేకుండా జీవించలేను. సేవయందు అపరిమితమైన

శ్రద్ధ, ఉత్సాహము తీసుకొందును. సేవ నన్ను వృద్ధిలోకి తీసుకొనివచ్చినది. నన్ను పవిత్రునిగ చేసినది.

ఇతరులనుండి పనిని యెట్లా తీసుకోవలెనో నాకు బాగా తెలియును. దయ, సేవ, గౌరవము, ప్రేమద్వారా నేను పనిని తీసుకొందును.

శివానంద.

ఓం. 4-1-1946

శరీరవ్యాయామములందు, ఆసనములు వేయుటయందు నేను చాల శ్రద్ధగా యుందును. నేను యిప్పటికిని శీర్షాసన, సర్వాంగాసన తదితర ఆసనములు వేయుదును. ప్రతిరోజు నియమితకాలమందు ప్రాణాయామముగూడ చేయుదును. ఇవి నాకు ఆశ్చర్యకరమైన ఆరోగ్యమును, శక్తిని నిచ్చును. ప్రతి రోజు భజనహాలుచుట్టు పరుగెత్తుదురు.

ప్రత్యేక సుఖాసనలో కూర్చుండి గంభీరమైన యువ న్యాసముల నివ్వలేను, అట్టి ఆసన నన్ను గిల్లును. నేను లేచి యా యాసనను త్రోసివేసి తర్వాత మాట్లాడ ప్రారంభింతును. ఆధ్యాత్మిక సమావేశములలో నేను అధ్యక్షునిగా యున్నప్పుడు ప్రత్యేక సుఖాసనలో నేనెప్పుడు కూర్చుండి యుండలేదు.

ఇచ్చుటలో సంతోషింతును. ఎల్లప్పుడు యిచ్చు చుందును.

శివానంద.

ఓం. 5-1-1946

ఇప్పుడు నాకు 59 సం॥ లు నేను యెల్లప్పుడు మిక్కిలి చిన్నవానిగా భావింతును. సజీవత్వము, బలము, శక్తి, (వీర్యము) నాలో పూర్తిగా యున్నవి.

సర్వవేళల యానందముగా సవ్వుమొఖముగా యుందును. నేను పాడుదును, నృత్యము చేయుదును, పరుగెత్తుదును ఆనందములో గంతులు వేయుదును. బలవంతునిగా, శక్తివంతునిగా యుందును. ఏ ఆహారపదార్థమునైనను జీర్ణము చేసుకోగలవాడను. నేను ఆపులేకుండా పనిచేయుదును. చదువుదును, వ్రాయుదును. కలవురోజులలో విశ్రాంతికొరకు కొండప్రాంతములకు, సముద్రతీరములకుపోను. పని మార్పు నాకు విశ్రాంతి నిచ్చును. అపరిమితమైన విశ్రాంతిని ధ్యానము యొసగును.

పనియే నాకు యానందమిచ్చుచు. సేవయే సుఖము నిచ్చును. వ్రాతయే సంతోషమిచ్చును. ధ్యానము, శక్తిని, బలమును కలుగజేయును. కీర్తన ప్రాణమిచ్చును.

శివానంద.

ఓం 6-1-1946

'అహంబ్రహ్మాఅస్మి, శివోహం శోహం, సతుచితానందస్వరూపోహం'–వేదాంతధ్యానముకొరకు యిది నా ప్రియమైన సూత్రము.

పాడుకొనుటకు, చిదానందగీత నా ప్రియమైనగీత.

హరేరామ హరేరామ రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే
ఈ మహామంత్రకీర్తన నా ప్రియమైనకీర్తన.

శివానంద.

ఓం 7-1-1946

నేను ప్రస్తుతదినమునములో ప్రపంచము నంతటిలో యందరికంటె ధనికుడను. నా హృదయము నిండియున్నది. మరియు పరమేశ్వరుని ధనమంతయు యిప్పుడు నాకు లభించినది. కావున రాజులకు రాజును, రారాజులకు రారాజును, షహాలకు షహాను, మహారాజులకు మహారాజును భూపతుల మీద నాకు దయపుట్టినది. నా దేశమునకు పరిమితిలేదు. నాధనమునకు తరుగులేదు. నాయానందము వర్ణించిచెప్పలేను. నాధనరాసి పరిమాణమును కొలువలేరు. సన్యాసము, వైరాగ్యము, అలసిపోకుండా చేసిన నిష్కామసేవ, జప, కీర్తన, ధ్యానములద్వారా నాకు యిది లభించినది

శివానంద.

ఓం 8-1-1946

నేను పొడగరిని. నా యెత్తు 6 అడుగులు. నాకాయము వంపుగలది. ఒకదానికొకటి అనురూపమైన అవయవములు గలవాడను. నేను ప్రథమతరగతి వస్తాదును.

ఏకాదశీవ్రతము చేయుదును. ఉపవాసము చేయుదును. ఒక చుక్క మంచినీళ్లుగూడా పుచ్చుకొనను. ఆదివారములలో పాలు, ఫలములు తీసుకొందును. ఆదివారములలో యుప్పును తినను. స్వాభావికమైన నిరాడంబరజీవనము గడుపుదును. నాలో యౌవ్వన జలధారగలదు. సంతోషములో నేను ప్రకాశింతును. ఉపవాసము, విశ్రాంతి, గాలిలో సంచారము, స్నానము, ఊపిరిపీల్చుట, దేహపరిశ్రమ, సూర్యరశ్మిలో స్నానము జేయుట, ఈ నియమములను ఆచరింతును. స్వేచ్ఛ, బలము, సౌందర్యము, ధైర్యము, సమానస్థితి, ఆరోగ్యము వీటిని అనుభవింతును. శివానంద

ఓం 9-1-1946

ప్రకృతిని, సంగీతమును, కళను, కవిత్వమును, తత్త్వశాస్త్రమును, సౌందర్యమును, పవిత్రతను, ఏకాంతమును, ధ్యానమును, త్యాగమును, వేదాంతమును నేను ప్రేమింతును.

నేను స్వతంత్రగను, నిరాడంబరముగ, నిర్మలముగ ముక్కుసూటిగ యుందును. నేను పూర్తిగా సహనవంతుడను, సర్వజనసమ్మతుడను. నేను దయాదాక్షిణ్యము గలవాడను. అయత్నకృతమైన నిర్బంధమైన కరుణగలవాడను.

నేను ధైర్యవంతుడను. సంతోషవంతుడను, శాంతము గలవాడను, అమర్యాద, హానిని భరించగలను. దాక్షిణ్యముగలవాడను, క్షమింతును. కక్షతీర్చుకొనే గుణము నాకు లేదు. అపకారికి నుపకారము చేయుదును. నాకు హానిచేసిన వానిని సంతోషముతో సేవింతును. శివానంద

ఓం 10-1-1946

హిమాలయపర్వతములను, గంగానదిని నేను ప్రేమింతును, పూజింతును. గంగ నా దేవి, తల్లి, హిమాలయములు నా తండ్రి, దేవుడు. అవి నన్ను ప్రేరేపించును, నడిపించును. గంగలో నేను స్నానము చేయుదును. యీదుదును. గంగను పూజింతును. గంగలోని చేపలకు ఆహారము నిత్తును.

గంగామాతకు హారతి నిత్తును. గంగను ప్రార్థించుదును. నమస్కరింతును. గంగయొక్క ఔన్నత్యము పాడుదును. గంగయొక్క గాంభీర్యమును, ఔన్నత్యమును గురించి వ్రాయుదును.

గంగ నాకు హారము నిచ్చును. ఓదార్చినది. ఉపనిషత్తుల సత్యముల నాకు గరపినది.

గంగకు శోభ ప్రకాశము.

శివానంద.

ఓం 11-1-1946

నా దినచర్య బుద్ధప్రభువు పద్ధతి. సర్వవేళల గదిలో యుందును. జపము, ధ్యానము, కీర్తన చేయుదును. పవిత్ర గ్రంథముల పఠింతును. వ్రాయుదును. సంభాషణ, సేవ పని కొరకు కొలదికాలమే గదిలోనుండి బయటికి వచ్చెదను.

మితముగా భాషింతును. అధికముగా ఆలోచింతును. ఎక్కువగా ధ్యానింతును. మిక్కుటముగా పనిచేయుటకు ప్రయత్నింతును. అధికముగా సేవచేయుదును.

ఒక్క నిముషమైనను వృథాగా కాలక్షేపము చేయను. పూర్తిగా యెప్పుడు పనిని కలగజేసుకొందును. నియమితమైన చక్కని జీవనము నలుపుదును. అన్నివేళల ఆత్మను పూజింతును. ఇతరుల మేలుకొఱకు పనిని చేయుదును,

ఓం, ఓం, ఓం

శివానంద

ఓం 12-1-1946

వివేకచూడామణి, అవధూతగీత, యోగవాసిష్ట, భాగవతము, ఉపనిషత్తులు, గీత, యెప్పుడు విడువని నాస్నేహితులు.

సేవ, భక్తి, యోగ, జ్ఞానము, విచిత్రమైనవాటి కలియికను, శ్రీ శంకరాచార్యుల యనుచరుడను. నేను కేవల అద్వైతవేదాంతిని. మాటల వేదాంతినిగాను. ప్రత్యక్ష వేదాంతిని.

యోగమును గురించి యితరులకు ప్రభోదము చేయుదును. దానిని యనుచరింతును. అహింస, సత్యం, బ్రహ్మచారత్వము, నేను యభ్యసింతును.

శ్రీ శంకరులకు జయము, శోభ.

శివానంద

ఓం. 13-1-1946

సర్వమతదీర్ఘ దర్శకులను, మహాత్ములందరిని గౌరవింతును. అన్ని మతములను, తత్వములను, అన్ని శాస్త్రములను అన్ని పూజాపద్ధతులను గౌరవింతును.

అందరికి సేవనుచేయుదును, ప్రేమింతును. అందరితో కలసి మెలసి యుందును. అందరిలోని దేవుని చూచెదను. వాగ్దానంబుల నిల్పుకొందును. బీదల సేవింతును. ఇది నా ఆనందము, గాడిదలకు, కుక్కలకు, చెట్లకు, రాళ్ళప్పలకు, అన్ని జీవరాసులకు మానసిక నమస్కారములు చేయుదును. సాధులను, పెద్దలను గౌరవింతును. శిరసావహింతును. నమ్మకమైన నిష్కామసేవద్వారా యందరిని సంతోషపెట్టుదును.

జాగ్రత్తగా అతిథి సత్కారముల చేయుదును. వారి సేవకు యిక్కడకు అక్కడకు పరుగెత్తుదును. సాధువుల, రోగులకాళ్ళను ఒత్తుదును.

శివానంద.

ఓం. 14-1-1946

నా యుత్తరము లన్నిటికి వెంటనే జవాబునిచ్చుదును. ఒకే సమయమందు అనేకపనులుచేయుదును. విద్యుచ్ఛక్తివేగముతో వ్రాయుదును.

అంతయు ఖర్చుచేయుదును. ఎక్కువగా ధర్మము చేయుదును. ఏమియు నుంచుకొనను. బీదలను నా విద్యార్థు

లను తినిపించుటలో చాలా ఉత్సాహమును, శ్రద్ధ తీసుకొందును. వారికి తల్లివలెనుండ ప్రయత్నింతును. నేను ప్రత్యక్షముగ అభ్యసించిన విషయములమీద యితరులతో సంభాషింతును. ఎల్లప్పుడు నాలోపల నేను చూచుకొందును. నాలోపల నేను తర్కించుకొని పరీక్షచేసుకొని విభజించి చింతన చేయుదును. నా నిర్ణయము దినచర్య, అధ్యాత్మిక దినచర్య త్రిశూలమును నేను యెప్పుడు విడువను నిరాకరించను.

శివానంద.

ఓం. 15-1-1947

ఎక్కువ శ్రద్ధతో మిక్కిలి నమ్మకముతో, భక్తితో నేను నా గురువుల సేవించితిని. జీవితమునకు పనికివచ్చు పాఠముల ననేకములు నేర్చుకొంటిని. అనేక సుగుణములను వృద్ధి చేసికొంటిని.

పరివ్రాజక జీవితములో ఆహారము లేకుండా దిమ్మరితిని శీతాకాలములో రాత్రులందు బట్టలు లేకుండా రోడ్లమీద నిద్రపోతిని. నీళ్ళతో, ఎండిన రొట్టెని తింటిని.

నా యాదేశములకు, నిబంధనలకు, విడువకుండా నేను ఉందును. ఎక్కువగా తర్కించను, ప్రశాంతములో నివసింతును.

శివానంద.

ఓం. 16-1-1946

ప్రపంచమంతకు శాంతికొరకు, రోగుల ఆరోగ్యము, శాంతికొరకు, వెడలిపోయిన యాత్మల శాంతికొరకు, భూమిని పట్టుకొనియుండు పిశాచములకు కూడ నేను ప్రార్థింతును. భజన, సంకీర్తన చేయుదును.

గంగానదిలో స్నానముకొరకు యాశించు సమస్త ప్రజల పేరుతో గంగలో ఒక మునుగు మునుగుదును.

నేను భజనహాలులో అన్నిమతముల మహాత్ములందరి పేర్లు పాడుదును. సర్వాత్ముల రోజు సమస్త మహాత్ముల రోజు నియమముగా ఆచరింతును. ఓం, ఓం, ఓం.

శివానంద.

ఓం. 17-1-1946

నేను యీక్రిందివాటిమీద యెడతెగవు లేకుండా ధ్యానింతును.

ప్రజ్ఞానం బ్రహ్మ, అహంబ్రహ్మాస్మి తత్ త్వంఅసి, అజంఆత్మబ్రహ్మ.

సత్యం, జ్ఞానం, అనంతం బ్రహ్మం శాంతం శివం అద్వయితం.

అహంఆత్మ గుడకేశ, అహంఆత్మనిరాకారః, సర్వవ్యాప్తిస్వభావతః

బ్రహ్మసత్యం, జగంమిథ్యాం, జీవోబ్రహ్మైవనాపరాః
అకర్త అభోక్త, అసంగ సాక్షీ, అనాదిత్వ శాస్వ
తోయం పురాణ.

తత్త్వమసి తత్ జ్యోతిః,
శివానంద.

ఓం. 18-1-1946

పతితుల పావనము చేయుట, గ్రుడ్డివారిని నడిపించుట. నాకున్న దానిలో యితరులతో పంచుకొనుట, బాధపడువారికి శాంతిని తెచ్చుట, బాధపడువారికి సంతోషము కలుగ జేయుట నా ఆదేశములు.

దేవునిలో సంపూర్ణ విశ్వాసము కలిగియుండుట, నావలె నా యిరుగుపొరుగు వారిని ప్రేమించుట, ఆవుల రక్షించుట, జంతువులను, స్త్రీలను, బిడ్డలను రక్షించుట, నా హృదయపూర్వకముగా, ఆత్మసాక్షిగా, దేవుని ప్రేమించుట, యివి నా ఆదేశాలు.

ప్రేమయే నా ముఖ్యమాట. సహజసమాధి నా గమ్యస్థానం.

స్వభావసిద్ధమైన తెంపులేని హెచ్చైన యెరుక నా అవస్థ